Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102846

★ గ్రీసు కు బ్రిటిషు సహాయము చేరుట ★

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

★ పండిత జవహర్లాలు గారికి కఠినశిక్ష ★

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమ సం॥ ఆశ్వీయుజ బ॥ ౮ (౩-౨-౧౩౫౦ ఫ.) గురువారము సంచిక ౫౧

గ్రీకుసేనలు శత్రుదుర్గములను పట్టుకొనుట

గ్రీసు దీవులవద్ద బ్రిటిషు నౌకలు చేరినవి

ఇటాలీయ సేనలపై అల్బేనీయుల దెబ్బలు

గ్రీసుపై ఇటలీసేనలదాడి ప్రారంభమై నవంబరు ౪వ తేదినాటికి ౯ రోజులగును. ఈ తొమ్మిదిరోజులలో యుద్ధరంగమువార్తలను గ్రీసుప్రభుత్వమువారు ప్రకటించినవాటిని నమ్మినచో ఇంతవరకు గ్రీసువారికే పరిస్థితులు, సైనికచర్యలు అనుకూలముగనున్నట్లు కనిపించును.

ఇటలీసేనలు రెండుమార్గములగ్రీసులోకి ప్రవేశించజూచుచున్నవి. ఒకదళము అల్బేనియాలో అర్గిరోకాస్ట్రో ప్రాంతమునుండి అల్బేనియా గ్రీసులమధ్య సరిహద్దుకు ౩౦ మైళ్ళదూరమున గ్రీసులోనుండు జానినా వైపునకు పోవును. మరియొక దళము అల్బేనియాలో నేచేరిన కోర్చానుండి బయలుదేరి గ్రీసుఅల్బేనియాలమధ్య సరిహద్దుదాటి ఫ్లోరినాకు చేరుటకు యత్నించుచున్నది.

నవంబరు ౨వ తేదినాటికి గ్రీకుసేనలు అల్బేనియాలో ఇటాలీయ సేనలను వెనుకకు వెడలగొట్టుటకై గ్రీసు- అల్బేనియాల మధ్యసరిహద్దుదాటి అల్బేనియా లోనికి మూడుమైళ్ళదూరమునకు చేరి, అక్కడ ఇటలీసేనలదుర్గములను కొన్నిటిని పట్టుకొనినవి. ఈ పట్టుకొనుటలో ఇటాలీయ సేనలకు చెందిన ౯మంది అధికారులు, ౧౫౩ మంది సైనికులు గ్రీకులకు ఖైదీలుగ చిక్కిరి.

ఫ్లోరినా వైపునుండి అల్బేనియాలోకి పోయిన గ్రీకు సేనలు గ్రీసు- అల్బేనియాల మధ్యసరిహద్దు దాటి ౩౪ మైళ్ళదూరమునకు చేరెను. ఈ సేనలు ఫ్లోరినానుండి బిట్లోజా వైపు నడచుచున్నవి. ఈ మార్గమునకు దక్షిణమున పిండూస్ ప్రాంతములో గ్రీకుల పురోగామిసేనలు ఇటాలీయ పురోగామిసేనలను కలిసినప్పుడు జరిగిన పోరాటములలో ఓడి పారిపోయినట్లు ఇదివరలో చూచియుంటిమి. కాని క్రొత్త గ్రీకు సేనలు మరల వారు వదలివచ్చిన స్థానములకు చేర్చబడినవి. అవి ఇటాలీయసేనలను వెనుకకు నెట్టుచు పిండూస్ కొండలశిఖరములపై దిట్టముగా తమస్థానములందు కాళ్లూనియున్నవి.

నవంబరు ౪వ తేదినాటికి జానినా వైపు రంగమందు ఇటలీ సేనలు గొప్పగా పోరాడెను. ఆ పోరాటములో తుదకు ఇటలీ సేనలే వెనుకకు తరిమి వేయబడెను. ఈసారి గ్రీకులకు ౧౦౦౦ మంది ఇటాలీయ సైనికులు ఖైదీలుగ చిక్కిరి. అనేకములైన మరతుపాకులు వశమయ్యెను. ఇంకను అనేకములైన శత్రుసైనికదళములు ఎటువైపు గాని నడువజాలక దురవస్థననుభవించుచున్నవి. ఇక ఫ్లోరినా వైపు గ్రీసు-అల్బేనియాల మధ్యసరిహద్దుదాటి మూడు మైళ్లు ముందుకుపోయియున్న గ్రీకు సేనలను ఇటాలీయ సేనలు అక్కడినుండి తరిమివేయుటకు చాల యత్నించి విఫలములయ్యెను. ఇదేవిధముగ సలోనికానుండి కూడ గ్రీకు సేనలను వెడలించుటకు ఇటలీవారు చేసిన విశ్వప్రయత్నములు విఫలములైనవి.

విమానాల దాడులు

విమానాలదాడులతో గ్రీసు సైనికులకు నష్టము చెప్పబడుటలేదు. కాని గ్రీకు ప్రజలు ఎక్కువగా నష్టపడుచుండుట గాయపడుచుండుట, మరణించుచుండుటయు కూడ ఇటలీసేనలు ఎక్కువ సాధించనందువల్ల కసితీర్చుకొను ఇటలీవారి విమానాలనుండి బాంబులనువేసి గ్రీకుజనులను భీభత్సము పట్టించజూచుచున్నారాయని తోచును.

నవంబరు ౨వ తేదినాడు ఇటలీ విమానాలనుండి గ్రీకుబందరు ౧౫ ఊళ్ళపై బాంబులువేయబడుటచే ౯౦ మందిజనులు మరణించిరి. ౨౦౯ మంది గాయపడిరి. అనేకభవనాలు కూలిపోయెను. నవంబరు ౪వ తేది పెట్రాస్, సెలోనికా, లారిస్సా, జానినాలలో గ్రీకులుండుచోట్లపై బాంబులు ఇటాలీయవిమానాలనుండి వేయబడుటచే అనేకులు గ్రీకులు గాయపడిరి. ఇండ్లను చాలకూలిపోయెను.

గ్రీకువిమానాలు ఇందుకు ప్రతిక్రియజరుపుచునేయున్నవిగాని, అవి ఎక్కువగా సైనికప్రాముఖ్యమైనచోట్లమీదనే బాంబులనువేసి నష్టపరచుచున్నట్లు కానవచ్చును. నవంబరు ౨వ తేది కోర్ట్జా విమానాశ్రయముపైనను, 'యుపైరసు' రంగంలో మరఫిరంగుల సేనాదళములపైనను బాంబులువేయబడినవి. రెండుశత్రువిమానాలు క్రిందకూల్చబడినవి. విమానమునడుపు ఒకడు ఖైదీగా చిక్కెను. నవంబరు ౪వ తేదిన గ్రీకువిమానాలు అల్బేనియాలో కోర్ట్జా, అర్గిరోకాస్ట్రోలలోని ఇటాలీయ విమానాశ్రయములపై బాంబులనువేసి కొన్ని విమానాలనుధ్వంసముచేసినవి. పెట్రోలు డిపోలు మంటలపాలుచేయబడినవి. ఇటాలీయసైనిక శిబిరాలమీదను, ఫిరంగులపంక్తులమీదను బాంబులనువేసినవి- తమతోపోరాడవచ్చిన ఇటాలీయ విమానాలలో నాల్గింటిని క్రిందకూల్చినవి-

ఒక సందేహము

అక్టోబరు ౨౮వ తేదినుండి మొదటి అయిదు రోజులలో ఇటాలీయు గ్రీకులసేనలు కదలుచున్న చోట్లపై విమానాలదాడులను జరుపక ఊరకుండుటఏందువల్లనో తెలియుటలేదు. ఆ అవకాశములో గ్రీకుసేనలు తమఏర్పాటులనన్నిటిని దిట్టముగ చేసికొనగలిగినవి, గ్రీకుయుద్ధనౌకలు ఇటాలీయసేనలుండుచోట్లపైకి ఫిరంగులను ప్రయోగించినవి. బహుశా గ్రీకులు తమఅంత్యసందేశమునకిన్ని ఎదురు తిరిగెదరని ఇటాలీయులు తలచియుండకపోవచ్చును, బహుశా ఇకముందు ఇటాలీయ విమానాలదాడులు ఎక్కువగాగలవనియు, ఇటాలీయసేనలు కూడ ఎక్కువవేగముతో గ్రీసుసరిహద్దుదాటి చొచ్చుకొనిపోవచ్చుననియు కొందరు గ్రీసుఅధికారులూహించుచున్నారు

బ్రిటిషు సహాయము

ఈలోగా బ్రిటిషుసేనలు గ్రీసులోదిగునట్లు బ్రిటిషుప్రభుత్వనౌకాశాఖమంత్రి నవంబరు ౪వ తేదినాడు ప్రకటించినాడు- బ్రిటిషువిమానములు కూడ గ్రీసుసేనలకుతోడ్పడుటకై పంపబడుచున్నవనినారు- బ్రిటిషు యుద్ధనౌకలు క్రేటుద్వీపమువద్దను, కాన్డియాద్వీపమునకు ఆగ్నేయమున ౩౦ మైళ్లదూరమున ల్యాకొస్ ద్వీపమువద్దను చేరియున్నవి. క్రేటుద్వీపమును వశపరచుకొనినవి. ఇందువల్ల, గ్రీసులో ఏ చోటునుండియైనా ఈజిప్టులోకిపోవుటకై ఇటాలీయసేనలు యత్నించుచో, బ్రిటిషునౌకలువాటినెదిరించగలవు. ఇప్పుడు రెండు ఇటాలీయ జలాంతర్గాములజాడ కనబడుటలేదని ఇటలీవారు మొత్తుకొనుచున్నారు

ఇటాలీయుల భిన్నకథనము

నవంబరు ౪వ తేదినాటి ఇటాలీయ ప్రభుత్వపు ప్రకటనయొకటి యపైరస్ రంగములో ఇటలీసేనలు ముందుకునడచుచు తమకడ్డమువచ్చిన గ్రీకు దుర్గములను వశపరచుకొని గ్రీకులను తరిమివేసినట్లు గ్రీకుసేనల ఆటంకములు వ్యర్థములగుచున్నవనియు ఘోషించినది.

అల్బేనియాప్రజలు ఇటాలీయులపై తిరుగబడుట

గ్రీసుకు అనుకూలముగ సంభవించిన ఒకపరిస్థితి ఇటాలీయులపై అల్బేనియాప్రజల తిరుగుబాటు. ఇది నానాటికి హెచ్చుచున్నదనుచున్నారు రైలుబాటలను పాడుచేసి ఇటలీసేనలకు అల్బేనియా. ప్రజలు చిక్కులు కల్పించుచున్నారు.

దీని యదార్థమేమి?

గ్రీసుపై ఇటలీదండయాత్ర తగని సమయమున జర్మనీవారి అనుమతి ముందుగా తెలుపకయే ప్రారంభించబడెననియు. అందుచే జర్మనీయానండయాత్రలో ఇటలీకి సహాయముచేయుటకు సుముఖముగ లేదనియు, పైగా ఏదోయొకవిధమున సంధిమార్గముచే ఇటలీగ్రీసులవ్యవహారమును శాంతింపజేయజూచుచున్నదనియు కొన్ని వదంతులు వ్యాపించినవి. వీటినిజమెంతయో తెలియుటలేదు. కాని ఇటలీజర్మనీకు తెలుపకున్నను జర్మనీకి ముందుగా తెలుపకుండ ఈ దండయాత్రను ప్రారంభించుటకు ధైర్యముచేసి యుండునని ఎవరునుతలచలేరు. యుద్ధముకొనవరకు సాగుననియు, సంధియత్నములుజరుగుచున్నవనుమాట అబద్ధమనియు రోంనగరమునుండి నవంబరు ౨వ తేదినాటి నీంసర్క్యులర్ ప్రకటన యొకటి ఒక్కి చెప్పినది. అయితే మరి, స్వాతంత్ర్యములేక ముసోలినీ నియంతగారిశాసనలకు బద్ధములైయుండు ఇటాలీయపత్రికలలో గ్రీసుప్రజలతో ఇటాలీయప్రజలకెట్టితగవులేదనియు, చెప్పిన ఘర్షణ యంతయు గ్రీకుల ప్రస్తుత నాయకులతోనేననియు, అనాయకులు ఇటలీ, జర్మనీలకు అనుకూలురై మెలగుచో తగవేయుండదనియు మృదువైనఉపదేశములు చేయబడుట ఎందుకు? ఇట్టిఉపదేశాలే గలిగిన కరపత్రములను ఇటలీవిమానాలనుండి గ్రీసుదేశములో వెదజల్లియున్నారు. ఇందువల్ల ఇటాలీయులు మొదటదండయాత్రకేగి, ఆ మొదటి ౫రోజులలో ఊరకుండి, ఇప్పుడు గ్రీకులచేతనే దెబ్బలుతినుచు ఈ మెత్తటిమాటలు ప్రారంభించిరాయని తోచును.

యుగోస్లావియా వైఖరి

గతసంచికలో గ్రీసుఇటలీల యుద్ధములో తుర్కీ-దిగదని తుర్కీ- ప్రజాస్వామికాధ్యక్షుడు ప్రకటించినసంగతి తెలిసికొనియుంటిమి. యుగోస్లావియా ప్రభుత్వమువారుకూడ నవంబరు ౧వ తేదినాడు చేసినఒకప్రకటనలో గ్రీసు, ఇటలీలు రెండునుతమయిరుగుపొరుగు మిత్రులనియు, అందువల్ల రెండిటితోను మైత్రిగల్గియేయుండెదమనియు, తనస్వాతంత్ర్యమును అపహరించుటకై యెవరు గాని యత్నించుచో తాను ఎవరితోనైన విరోధముపెట్టుకొనక పైనలిగియుండగలననియు స్పష్టపరచబడినది.

ఇటలీలో గ్రీకులగతి

ఇటలీలో గ్రీకులయోగక్షేమములను రక్షించుపనిని గ్రీసుకు తామే యుద్ధకారణముచే తొలగించియున్నందువల్ల, ఇప్పుడు ఆగ్రీకులయోగక్షేమములజాగ్రత్తను ఇటలీలోని స్విట్జర్లండు రాయబారికప్పగించబడినది.

ఇట్లే గ్రీసులో ఇటాలీయులరక్షణకై గ్రీసులోని హంగరీరాయబారికొప్పగించబడినాడు- జర్మనీవారు గ్రీసులోనితమప్రజలరక్షణకై అక్కడి స్పెయిను రాయబారిని కోరగలరని కొందరుముఖ్యులు చెప్పుట చూడ త్వరలో జర్మనీకూడ గ్రీసుతోడి యుద్ధములో ఇటలీవైపునకు రాపోయి యనుభయము కలుగుచున్నది.

నవంబరు ౭వ తేదిని తెలిసిన విజయవార్తలు

నవంబరు ౭వ తేదినాటి వార్తలు గ్రీసువారికి ఉత్సాహకరములైయున్నవి. పిండూస్ రంగములో గ్రీకుసేనలు ఇటాలీయసేనలకై రెండు రోజులు ... నవంబరు ౫వ తేదినాడు ఒక ఇటాలీయసేనలదళమును చుట్టుముట్టివేసినవి- ...

౧౦వ పేజీ చూడుము

చైనీయుల మహావిజయము

నానింగు నగరాక్రమణము

నవంబరు ౨వ తేదినాటికి చైనాలో క్వాంగ్సీ రాష్ట్రములో అక్కడక్కడ కొన్నిచోటులు తప్ప తక్కిన అన్నిచోట్లనుండియు జపాను సేనలను చైనాసేనలు తరిమివేసినవి. చైనాసేనలనెదుర్కొనలేక జపాను సేనలు అక్టోబరు ౨౮వ తేదిని నగరమునకు నిప్పుపెట్టి నానింగుకు దక్షిణమున ఒకవంతెనను ధ్వంసముచేసి పారిపోయినవి. ఆ మరునాడే చైనా సేనలు నానింగులో ప్రవేశమును ప్రారంభించినవి. అక్టోబరు ౩౦వ తేదినాటికి చైనా సేనలు ఆనగరము నాక్రమించుకొనుట పరిపూర్తియైనది.

జర్మనురేడియో అసత్యప్రచారము

బ్రిటిషువారి ఖండనలు

బ్రిటిషుప్రభుత్వం వారి వార్తాశాఖవారు ఈక్రింది శత్రువుల అబద్ధప్రచారాలను బయటపెట్టినారు. వారు తెలిపిన విషయాలలో వాటిలన్నిటిని ముద్రించేవీలులేనందున విచారముతో కొన్నిమాత్రమే ఈక్రింద ప్రకటించుచున్నవి.

౧-౧౦-౪౦

సెప్టెంబరు ౩౦వ తేదినాడు బ్రిటను జర్మనీపైనను, జర్మనీఆక్రమణలోనున్న దేశాలపైనను దాడులలో అయిదు బాంబరువిమానాలను ఇంగ్లాండుపై దాడులలో ౪౨ ఫైటరువిమానాలను కోల్పోయెను. కొనిస్బర్గ్ రేడియోలో ౮౦ విమానాలు ధ్వంసముచేయబడినట్లు చెప్పబడినది. వాటిలో నాలుగు రాత్రి ఫైటరువిమానాలచేతను ఆరు విమానధ్వంసక శతఘ్నులచేతను ధ్వంసము చేయబడినవనియు తక్కినవాటిని డాక్టర్ గబెల్సుగారే స్వయముగ క్రిందికి కూల్చియుందురు!

బ్రిటిషువారు మరొకక్రౌర్యమును చేసినారని వార్తలువచ్చినవని ఇటాలీయుల రేడియో ఏడ్చుచున్నది. లిస్బనునుండి మెక్సికోకు పోవుచుండిన ఒకపోర్చుగీసుఓడను బ్రిటిషు యుద్ధనౌకలు అట్లాంటికుసముద్రములో ఆపి సోదాచేసినవట. అందులోని జాప్యానుకూడ సోదాచేసి యుండుట మరీనీచమట. తర్వాత ఆఓడను దాని ప్రయాణము సాగించుకొనవలసినదని ఆజ్ఞాపించుట కట్టకడపటి అప్రశస్తచర్యయట. ఈ బ్రిటిషుక్రౌర్యముతో ఇటాలీయుల జలాంతర్గామినౌకలు పోయిన ౧౦రోజులలో మూడు స్పెయినువర్తకపడవలను నీటముంచుట పోల్చిచూడదగినది.

౩-౧౦-౪౦

జర్మన్ వైర్లెస్‌లో చేయబడిన ఒకప్రకటనయందు 'లండనులో ఆహారపదార్థములు తక్కువగుచున్నట్లు అనుకొనుచున్నారు. యూరోపులో మరియే యితరదేశములోకంటెకూడ తక్కువ ఆహారపదార్థము అక్కడ ఉత్పత్తి యగుచున్నది. చలికాలములో పొగమంచు వచ్చినప్పుడు బాధలేకుండునట్లు తగినవసతుల నెట్లు ఏర్పాటు చేయవలెనను బ్రహ్మాండమైనసమస్యను ఆప్రభుత్వమువారు పరిష్కారము చేయజాలకున్నారు" అని చెప్పబడినది.

ఇటువంటిసమస్యతో జర్మనీకిగల అనుభవము దుఃఖకరమైనది. వారల్ ఇర్విన్ అమెరికను రేడియోవ్యాఖ్యాత పోయినచలికాలములో బర్లినులో కాలముగడిపివచ్చి, అక్టోబరు ౪వ తేదిన లండనులో బ్రాడుకాస్టులో ఇట్లుచెప్పినాడు "చలికాలముపోవునప్పుడు చాలినంతఆహారము లేకయుండుటయనగా నెట్లుండునో, మొదటినుండి కొనవరకు ఇంతకాలము ఆలుగడ్డలు, క్యాబేజి క్యాబేజి ఆలుగడ్డలు తప్ప మరేమియు తినుటకులేకుండుటయనగా నెట్లుండునో మీరుగ్రహించకొనలేరు. ప్రతిసామాన్యజర్మనుకార్మికుడు [illegible] వచ్చెను. [illegible] చేసినట్టుల నుండుటయనగా నెట్లుండునో మీరుగ్రహించుకొనలేరు. కాగితముతో చేయబడిన పాదరక్షలను ధరించుటయనగా నెట్లుండునో మీరుగ్రహించలేరు. [illegible] మెత్తగానాని పోయియుండును. చలినుండి ఏమాత్రముకాపాడలేని ఇర్సాట్జురబ్బరుతో చేసిన పాదరక్షలను కాగితపు పాదరక్షలపైతొడుగుట ఎట్లుండునో అదియూహింపను తెలియదు. రాత్రివేళ చలి [illegible] లేనిగదికిపోయి అక్కడపక్కపై పరుండుకొని చలితప్పించుకొనుటయనగా ఎట్లుండునో నేనిక మీరుగ్రహించుకొలేరు. కానిపోయినచలికాలము అదంతయు నేనుఅనుభవించవలసివచ్చెను. అప్పుడు నేను బర్లినులో కెల్ల ఉత్తమమని చెప్పబడే హోటల్లలో నొకదానిలో నుంటిని. బ్రిటనును ముట్టడివేసి యీయుద్ధములో గెలవగలనని జర్మనీఆశపెట్టుకొనజాలదు. ఎందుకనగా, జర్మనీ ముట్టడివేయబడియున్నది. బ్రిటిషు [illegible] తమసుగ్గముతో సరఫరా [illegible] చేసియుండగలరు.

౪-౧౦-౪౦

[illegible] మా గానుపముకొనిచేసివార్త [illegible] ఇటలీవారు బ్రిటిషువారు ఇండియా [illegible] లో లియాంగు, నందుముఖ్య [illegible] యము ప్రస్తుతో లేకున్నారని ప్రకటించినారు. [illegible] చారమర్యాదను, ఇటలీ యుద్ధనౌకలను [illegible] ముఖచ్చినట్లు [illegible] ఇటలీ [illegible] యున్నారు. [illegible] నుండి [illegible] క్రమమును, [illegible] ఇను అయినప్రదేశము బ్రిటనుకక్కడే ఉన్నది. అక్కడ యిప్పటికిని బ్రిటిషుజండా ఎగురుచున్నే యున్నది లిక్-హై-వీలో [illegible] క్రయమున్ను [illegible] గర్ కేంలో [illegible] యిచ్చివేయ బడనది. జాతీయవాక్యములను బ్రిటను గౌరవించుచున్నదనుటకు యిదినిదర్శనము. జపాను చైనాను, ఇటలీ అబిసీనియా అల్బేనియాలను ఏట్లు [illegible] చున్నవో దీనితో పోల్చిచూడదగును.

౫-౧౦-౪౦

లండను నగరనాశముయొక్క యథార్థము తుదకు ఆనుకోకుండానే లార్డు హాహాగారినోటి గుండానే బయటపడినది. సెప్టెంబరు ౧౧వ తేది (బ్రిటనుపై తీవ్ర జర్మనువిమానాదాడుల ప్రారంభముతర్వాత నాలుగురోజులకు) నాడె బర్లిను రేడియోవారు లండను సంపూర్ణముగా నాశనముచేయబడినట్లు చెప్పిరి. మరియొనిమిది రోజులతర్వాత అదేరేడియోవారు ఆనగరమంతయు నాశనముచేయబడినట్లుచెప్పిరి. ఇప్పుడు లార్డు హాహాగారు లండను చాలా పెద్దనగరమనియు, దానిని ధ్వంసముచేయుట ఇంకను పూర్తికాలేదనియు మనస్సులో నుంచుకొనవలెనను చున్నారు.

౬-౧౦-౪౦

ఢిల్లీరేడియోను వెక్కిరించుచు నాజీలు భారతదేశమునకు పరిహద్దు నైలునదివరకు ఉన్నదనుసూచనను చులకనగ చేసినారు. ఒకబ్రిటిషురాజకీయాధికారి బ్రిటనుయొక్క పరిహద్దురైను నదివరకు ఉన్నదని చెప్పినట్లు నాజీలు తెలిపినారు. నాజీలు బాల్డ్విను గారు ప్రధానిగా నుండినపుడు కామన్సు సభలో చెప్పినమాటను తెల్పియుండిరి. అయినను బాల్డ్విను గారు అప్పుడు చెప్పిన దానిలోను యిప్పుడు బ్రిటిషు, భారతీయ రాజకీయ వేత్తలును చెప్పుచున్న దానిలోను అసంబంధమేమియు లేదు. బ్రిటిషుపరిహద్దుల రైను నదివరకుండెనుగనుకనే అయింగ్లీషువారికని ఫ్రెంచివారికిని మైత్రియుండుటయు బ్రిటిషుసేనలసహాయమును ఫ్రాన్సు సంఘటయు సంభవమయ్యెను. భారతదేశపు పరిహద్దు నైలునదివరకు వ్యాపించియున్నది. కనుకనే భారతీయసైనికులును, బ్రిటిష్‌సైనికులును ఈజిప్టునురక్షించుచున్నవి.

౭-౧౦-౪౦

గోరింగుగారి విమానదాడులయొక్క తీక్ష్ణతను గురించి జర్మనీలో అనుమానాలు ఎక్కువగుచుండుటచేత డాక్టర్ గిబెల్సుగారు జర్మనీవిమానాలదాడుల జయములను సంక్షేపము ఆయిదంశములలో గొప్పచేసిచ్చినది.

అందులో మొదటిఅంశము "విమానాల దాడులను ఆటంకపరచుటకు బ్రిటిషువారేర్పరిచిన రక్షణదుర్గము ఇంగ్లీషుఛానల్‌నుండి దక్షిణపు ప్రతీరమునకును దక్షిణపుప్రతీరమునుండి దేశములోపలి జిల్లాలకును అక్కడినుండి [illegible] ను క్రమక్రమముగా [illegible] ఇంగ్లండు దక్షిణభాగమున్న జర్మనులఆధిపత్యముగల ప్రదేశాలైనవి" [illegible] దక్షిణభాగమున్న [illegible] ములసమ ధ్యానము [illegible] అతులను క్రమక్రమముగా [illegible] నుమాటవిషయ [illegible] గాని బ్రిటను [illegible] నాశ్రయాలు పనిచేయుట [illegible]

౧౦-౧౦-౪౦

ఇటలీ యుద్ధనౌకలోదిగిండిమొదటిరోజు [illegible] సముద్రంలో [illegible] వ్యాపారము [illegible] సంపెలీ నిషేధ [illegible] ప్రకటించినారు [illegible] రేడియోలో చెప్పబడినది. [illegible] యుద్ధంలో ఇటలీ [illegible] మొదలు [illegible] నాలుగు [illegible] ఇటలీవాణిజ్య [illegible] నాడు మధ్యధర సముద్రములో [illegible] వ్యాపారము [illegible] ఇటలీ [illegible] బ్రిటిషువ్యాపారము [illegible] ఇటలీవారి [illegible]

[illegible]

బ్రిటిషువారి [illegible] నాజీ [illegible] జర్మనీ [illegible] ఆదికావలెననే [illegible]

పుల్లో జూత్రంగ్య [illegible] గా సాగుచున్నవని [illegible] యాలోనే ప్రకటించబడినది.

అయితే [illegible] యిప్పుడు [illegible] లో నాలు [illegible] నష్టపరిహారము [illegible] యూరోపులో [illegible] వ్యవస్థ [illegible] ఆటా అంటపెట్టినప్పుడుమరికొన్నిదేశాలు జర్మనీకి లొంగిపోవును.

యూరోపుఖండాన్ని [illegible] ముల [illegible] జర్మనీలో కేంద్రీకరించుటకై [illegible] సోవియట్ రష్యాగాని మరేదేశంగాని గొప్పసేనలకు కావలసినసామగ్రిని సంపాదించుకోజాలదు. అప్పుడు ఆదేశాలపై జర్మనీ పెత్తనము సులభమగును.

౯-౧౦-౪౦

భారతీయుల మనోభావాలు, భారతదేశము భారతీయులకు తెలిసినదానికంటె తమకేఎక్కువ తెలియునని నాజీలు తలచుచున్నట్లున్నది. ఈదేశజనులు తమజీవితములను, ధనమునుయీయుద్ధంలో త్యాగముచేయుటకు [illegible] లేదని నాజీలు తలచుచున్నారు. "స్వర్ణ" చాలామందంగాసాగుచున్నదని వారీతమాలకంగాక, నోటకాటుతో అసంఖ్యాకులు పంజాబునుండి మొ [illegible] ఇంకను ఇతరులు [illegible] యుద్ధానకరాలకై [illegible] గా ఏర్పరచినవిధికొరకు విజ్ఞప్తియేచేయవలసియున్నను, సెప్టెంబరు ౧౫వ తేదిన [illegible] కోట్లకంటె యెక్కువయేఉండెను.

౧౨-౧౦-౪౦

బ్రిటనుపై జర్మనువిమానాల తీవ్రప్రచారముల [illegible] ఏమే [illegible] బర్లిను రేడియోలో చెప్పుచున్నారు. బ్రిటిషువాణిజ్యము పరిశ్రమలు [illegible] చెప్పుచున్నారు. వాస్తవంలో బ్రిటిషువారు చేయుచున్న [illegible] ఆయుధాగారాల చిందరవందర బాంబుల ప్రయోగించే గణించదగినంతతగ్గలేదు. పరిశ్రమలయంత్రాలపై [illegible] బాంబులుపడినప్పుడుగూడ ఎక్కువగాఏమియుకలక్కందుకోలేదు. మూడువారాలలో [illegible] బాంబులకులక్ష్యమైనట్టి పరిశ్రమశాలలయొక్క మేనేజరు [illegible] రక్షరు ఆదాడిజరిగినరోజు తర్వాత [illegible] పరిశ్రమశాలలో ఉత్పత్తి [illegible] తగ్గెననినారు. గొప్పలఎగుమతి వ్యాపారియొకడు తనవ్యాపారము బాంబులకుగురియైనను దానప్రతిశతి [illegible] పనిపూర్తిచేయగలిగినని నాడు. సారాయివంటివాడొకడు తనపరిశ్రమాలయముపై అరుబాంబులుపడెను. భారతదేశమునకును, దక్షిణఆఫ్రికాను ఇంకనుతూర్పునున్న దేశాలకును తనసారాయి ఎగుమతులు చాలకొద్దిగమాత్రమే తగ్గినదనినాడు.

సనాతనులు ఆయుధాయి లేస్తే!

రాజపుత్రస్థానములో ఇంద్రఘురులో రఘా త్రిస్టులీగు (సంస్కరణసంఘము) వారేర్పాటుగావించిన బహిరంగసభలో సభాప్రారంభమునకు చాలసేపటికిముందే సనాతనులు ముఖ్యస్థలముల

యుద్ధ ప్రతికూల ప్రచారము ఖండన

తెలివితక్కువదని ఒరిస్సాగవర్నరనుట

నవంబరు ౧ తేది ఒరిస్సా గవర్నరు సర్ జాన్ హబ్బార్‌గారు పూరిలో "యుద్ధవారము" ను ప్రారంభించుచు, యుద్ధము కూడదని తమకు గల విశ్వాసముచే ప్రచారముచేయుటపై స్వాతంత్ర్యము కావలెనని కాంగ్రెసు కోరుట మంచిదిగాదని చెప్ప 'అది తెలివితక్కువదియు ఉపద్రవకరమునునగు ప్రచారమును నిరోధించవలెను' అనిచెప్పిరి. ఈయుద్ధరంగములన్నిటిలోను బ్రిటిషువిమానాలు చేసినపనిని భారతీయ సైమా [illegible] చేసిన పనిని గవర్నరుగారు మెచ్చెను.

లోకూర్పుండిరి సంస్కర్తలు ఉపన్యసించుచు బాల్యవివాహమును బహుభార్యాత్వమును, అస్పృశ్యతను హిందూసంఘప్రాణములను కొట్టివేయు ఆచారములని దూషించుచుండగా ౧౨౦ మంది సనాతనులు సంస్కర్తలఉపన్యాసాలు వినపడకుండ గోలపెట్టిరి. అప్పుడుఅల్లరిలేవగా ఒకసనాతనుడు తాటికికట్టుకొనివచ్చిన రెండుతేళ్ళను వదలి సంస్కర్తలపైవేసెను. ఇద్దరుసంస్కర్తలను ఆతేళ్లుకుట్టెను. తర్వాతవాటిని చంపివేసిరి. ఈలోగా సనాతనులతమకు చిక్కుసంభవించునని భయపడిపారిపోయిరి. అధ్యక్షులవారు సభ చాలించివేసిరి. ఆతేళ్లుకుట్టినవారలు చాలబాధపడిరి.

జిల్లా

రైల్వేపోలీసుదౌర్జన్యము

కోదూరు స్టేషన్ మహబూబ్‌నగర్ స్టేషన్ తరువాతనున్నది ఈస్థలము సీతాఫలములకు చాల ప్రసిద్ధికెక్కినది అక్కడి లంబాడీలుతదితరబీదరైతులు ఈసీతాఫలములను తెచ్చి రైలుబండ్లవద్ద, రైలు వారిపరిహద్దులకు వెలుపలనుండి అమ్ముకొనెదరు ఏమిగనఁ రైల్వే స్త్రీలు తామ బండిలోనుండి దిగ లేకవారి నిదగ్గరకు రమ్మనినవారు బండిదగ్గరకు వచ్చెదరు అట్లుదగ్గరకువచ్చినచో రైల్వేపోలీసువారుచేయు దౌర్జన్యమునకు మితిలేదు వారికి వంచిఫలముల నిచ్చిరా సరి లేనిచో వారిని చావమోదెదరు పైగా స్త్రీలమీద అత్యాచారములు చేసెదరు బుధవారము ౨౦ నవంబరు తేదిన కర్నూలు నుండి వచ్చుబండికోదూరులోఆగెను, యథాప్రకారము సీతాఫలములనెత్తుకొని రైతులు, లంబాడీ స్త్రీలు బండివద్దకువచ్చిరి అంతసయ్యద్ అలీఅను నొక నంబరుజవాను అందులో నిరూపవతియైనొకచిన్ని యువతిని వెంబడించి, తరుముకొనెను అయువతి ఆపండ్లబుట్టను క్రింద పారవేసి పరుగెత్తుకొనిపోవుచున్నప్పటికిని ౨౦౦ గజములవరకు దానిని వెంబడించెను తరువాతవాని నియ్యతుకనుగొని బండలోనివారమగునేమందరము వారించగా అతడు ఆగెను అంతమందినివదలి ఆ స్త్రీని వెంబడించుటలో ఏమో ఒకచెడ్డనియ్యతు వానిలో యున్నదని తప్పక చెప్పవలసియున్నది స్త్రీలమీద యిట్టిదౌర్జన్యములు ప్రతిదినముగూడజరుగుచున్నవని నాకు విచారించినమీదట తెలిసినది కాబట్టిరైల్వేఅధికారులు ఈహేయకృత్యముల తక్షణమేఆపెదరనినమ్ముచున్నాను

ఒక ప్రయాణీకుడు.

సనాతనుల ౨ వ కరపత్రానికి సమాధానము

"గోలకొండగోలలు, ఆర్యసనాతనుల ఘోషలు" అనుశీర్షికతో కరపత్రము నెం॥ ౨ నిన్న నాకంటపడింది అది ప్రకటించినవారిద్దరు ఆనామధేయులు ఇంగ్లీషుభాషలో వై పి ఏ శర్మ (Y P A Sharma) జి పి శర్మ (G P Sharma) అని వ్రాసినారు ఈ నాటాటును పత్రికలో చూచినవారమురోజులలో పైమహాశయులు వారిపూర్తిపేరు, చిరునామా, నాకుతెల్పవ్రాసి తెలుపగలరు పత్రికమూలమున గూడ తెలుపగలరని గట్టిగానమ్ముచున్నాను వారికినేను సమాధానము తెలుపగలను ఈగడువు వెళ్ళినతరువాత, ఈకరపత్రమును ముక్కలుగ ఖండించి ఈ అసత్యపువార్తను ప్రకటించుటకు కారణభూతులు, మూలపురుషుల వృత్తాంతము ఈరాష్ట్రపత్రికలన్నిటిలోను, కరపత్రముల ద్వారను పంచిపెట్టగలను

యస్. భూపతిరెడ్డివర్మ,
లక్ష్మీపురము, (కోదూరు)
తాలూకా సిరిసిల్ల

వైసకు రెండుకడవల నీరు

(౯ వి) బీబీనగరు

ది ౨౯-౧౦-౧౦ రోజున పగలు మూడుగంటలకు హైదరాబాదునుండి శ్రీయుత కాశీనాథరావు వైద్య జనార్దనరావు దేశాయి, లక్ష్మీనివాసు, బద్దం యెల్లారెడ్డి రావి నారాయణరెడ్డిగార్లు కారుపై ఈగ్రామమునకువచ్చి ఇక్కడియువకులను వెంటనిడుకొని ఇక్కడిప్రజలచేత నడిపించబడుచున్న బాలికాపాఠశాలను చూచి అక్కడి హరిజనవాడకువెళ్లి వారికష్టములడుగగ వెట్టిచాకిరిబాధ అధికముగాయున్నదనియు, ఇక్కడి మాదిగ త్రాగుటానికి నీరులభించుట చాలదుష్కరమగుటచే ఒకపయిసకు రెండుకడవలనీరు ఖరీదు చేసుకుంటున్నామనియు, ఇక్కడిలోకల్ ఫండువారు ఒకగుత్తేదారునిపంపగ బావిప్రారంభించి రాయిపడగానె పనిచాలించి ఇంటిమొగముపట్టినాడుఅనిచెప్పిరి. అక్కడినుండి కొందరురైతులకడకువెళ్ళి, వారికి ఏయిబ్బందులు గలవో అడిగితెలిసికొనిరి వైద్యగారు హరిజనులకు నీటికైరోజు ఈడబ్బుఆయిపొయ్యేవరకు పయికముఇవ్వుమని పదిరూపాయిలు ఇక్కడి యువకులచేతికిచ్చి రాత్రి ౯గంటలకు హైదరాబాదుకు వెళ్ళిపోయిరి అట్టిడబ్బును వారికి యిస్తె ఇరువైదినములవరకె సరిపోవును అతరువాతపళ్ళియథాప్రకారమేనని ఇట్టిడబ్బుతోటి రెండు పాతబావులను మరమ్మతుచేయించి వారికివదలిపెట్టినఎడల వారికి ఎల్లకాలము అక్కరకు వచ్చునని యువకులుభావించి దీపావళిపండుగరోజు కొంతడబ్బు నీటికై హరిజనులకుఇచ్చిరి మరమ్మతు ఈరెండుమూడు దినములలోనే ప్రారంభించనున్నారు

ఆర్యభజనలు

ఖమ్మంమెట్టు, ౨౯-౧౦-౧౯౪౦

నేటికి నాలుగైదుదినములనుంచి ఆర్యసమాజ మందిరమున రఘువీరసింగుభజనిక్ గారు సాయంత్రం ౬గంటలకు తమ సామాజిక తెనుగుగీతములను భజనగావినిపించుచుండిరి తరువాత పండితపామరలోకమంతా వీరిభజన, వ్యాఖ్యానముల నతిశ్రద్ధగా నాలకించుచుండిరి జనసామాన్య హృదయములందును తిన సామాజిక భావములు వెదజల్లబడుచుండెను సంస్కారయువక లోకమునకు నూతనవెలుగులు చేకూర్చుచుండెను అది వారం ౨౭-౧౦-౧౯౪౦ తేదీపుదయం ౯గంటల తరువాత జీవరత్నమను క్రైస్తవుని పండిత కేశవార్య శాస్త్రిగారు వేదోక్తముగా శుద్ధిపరచిరి అతనికి యజ్ఞోపవీతధారణమొనరించి ఆర్యునిగా నంగీకరింపబడెను అతని పూర్వనామము కోటయ్యగా వ్యవహరింపబడుటకు ఏర్పాటుచేయబడినది అందు వారినందరికి మిఠాయి పంచిపెట్టబడెను ఆసాయంత్రం మరలనొకసభ జరుపబడెను అందు పండిత కేశవార్యశాస్త్రిగారు హిందువులందరు ఆర్యులని జనాభా లెక్కలయందు వ్రాయించుటకు ప్రయత్నము చేయవలయునని గంభీరోపన్యాసముగావించిరి ఖమ్మంమెట్టు తాలూకాయందంతట హిందువులందరు ఆర్యులని వ్రాయించుటకు యువకులోకము ప్రయత్నించవలసినదిగా వేడుకొనబడెను

గద్వాల

ఖాదీ

గద్వాలసంస్థానంలో నేతపుగాలుమొట్టమొదటి నీచాలాతన్నవి ఇచ్చటి ఖాదీకార్యాలయము పనిచేయుచున్నది. ౧౯౩౯ లో ౪ ౨౦౦ రూ॥లు ఖర్చుతో ౨౦౦౦ రూ॥ల ముఖాలతో ప్రారంభించెను. ఇప్పుడు ౧౫౦౦ రూ॥ మూలధనమేర్పడినది. ౧౯౩౯ వరకు ౧౦-౨-౭ రూ॥ వడికేవారికి ౨౧౯౦ రూ॥ నేసెవారికి ౫౧౦౩ రూ॥ చాకలివారికి ౨౩౯౦ రూ॥ రంగువేసేవారికి ౧౫౦౦ రూ॥ కూలీలుఇచ్చియున్నారు. ౪౦౦౦ గజముల ఖాదీ రూ॥ ఖాదీఅమ్మినారు. ౪౦౦ రాట్నాలు ఉచితంగా ౨౬ గ్రామాలమందికి ఇచ్చినారు. వడికేవారిలోఎక్కువమంది అనగా నూటికి ౯౫ మంది హరిజనులు. ఇక్కడ ౧౫౦ నేయుచున్నారు అందు ౧౦౦ హిందువులు ౫౦ ముసల్మానులు

యువరాజు పట్టాభిషేకము

శ్రీమంతు గద్వాలమహారాణిగారి పెద్దకుమార్తెయొక్క పెద్దకుమారులుంగారి దత్తస్వీకార మహోత్సవమును, యౌవ్వరాజ్య పట్టాభిషేకమును యీకార్తీక ౧౫ దివసమున నిర్ణయించినారు. హైదరాబాదునుండి గొప్పగొప్పవారు ఆహ్వానింపబడినారు

తాలూకాదారు

గద్వాల తాలూకాదారుగారు ఈనెలాఖరు సెలవులలో హైదరాబాదు వెంచేసియున్నారు

క్రొత్తసౌధనిర్మాణ ప్రయత్నములు

మహబూబునగరం ఆజూరు ౨౯

శ్రీబాలసరస్వతీ ఆంధ్ర గ్రంథాలయమునకు సౌధనిర్మాణమునకై శ్రీరామదేవరావు వనపర్తిగారి బంగళా పక్కనున్నస్థలము సర్కారువారు దయచేసియున్నారు క్రొత్తసౌధపునిర్మాణమును గూర్చిపటముకూడ తయారయ్యియున్నది మంజూరికొరకుపంపియున్నది సంస్థానాధీశులనుండి తదితర ఆంధ్రాభిమానులనుండి చందాలను ప్రోగుచేసి సౌధనిర్మాణప్రయత్నములు జరుగుచున్నవి ఆంధ్రులభిమానపడి తగుసహాయము చేకూర్చిన కొందరతో ఈసౌధనిర్మాణముకాగలదు

పర్కాల

నమస్తేఅనకూడదు!

సనాతనుల ఆజ్ఞ

(ఒ, వి) ౨౭-౧౦-౧౦ ఫ,

కొన్నివారములనుండి పర్కాల గ్రామములో కొంతమందిపూర్వాచారపరాయణులు శూద్రులు బ్రాహ్మణాదివర్ణములవారికి నమస్తేయనకూడదని ఒల్లగ ద్వారగించుచున్నారు. పాపము విద్యావిహీనులగువారు, సనాతనుల ఈసెవాదమును ఖండించజాలకుండిరి. విక్రమనామసంవత్సర ఆశ్వయుజ బ॥ గురువారమురోజున ఆర్యసమాజము పరకాలయొక్క ప్రధానులగు రా॥ పండిత గార్లపాటిరాఘవరెడ్డిగారు పగలు ౧ నుండి 3 మూడుఘంటలవరకు (నమస్తే) విషయమైవిపులముగాచెప్పుచుసమస్తమానవులు ఒండొరులకు నిరాటంకము గానమస్తేయనవచ్చునని నొక్కిచెప్పిరి. పూర్వాచారపరాయణులు సభలోపాల్గొనుటకుఆహ్వానింపబడిరికాని వారుసభకురానందుకు చింతించుచున్నాము.

వారిగాదరలన్ని అమాయకులయెదుట వేకాని పండితులసమక్షమున నిలువవని తోచుచున్నది (నమస్తే)నుగురించిచెప్పినతరువాత పండితులువారు అస్పృశ్యతానివారణ, బాల్యవివాహనిషేధము విధవావివాహములగురించి చాలావిశదముగా శాస్త్రాధారములు చూపుచుచెప్పిరి.

ఉర్దుపుస్తకములు

కవితా హనుమాన్ దాసుగారిచే రచియించిన ఉర్దూపుస్తకములు అన్నియుదొరకును

హిదాయతునామాఖావిందువె	౦-౧-౨-౦
హిదాయతునామా — బివి	౦-౧-౨-౦
హిదాయతునామా బచ్చేగాన్	౧-౮-౦
హిదాయతునామా గిజా	౦-౧-౨-౦
హిదాయతునామా సెహతు	౦-౮-౦

యీధరలు రెండునెలలుమాత్రముండును వలయువారు —

చందా నారాయణశెట్టి,

నార్ కమాన్ అన్నివాయువలయును



గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వయుజ శు॥ ౮
గురువారము

గ్రామాల గతి

ఈ కాలములో "దినము" "వారము" అను పేరుతో ఎన్నెన్నో ఉత్సవాలు చేయుచున్నారు శిశువారము, ఆరోగ్యవారము, మద్యనిషేధక దినము, పాకిస్థాన్ దినము, మోక్షణదినము (Deliverance day), మొన్నటి హైదరాబాదుదినము, ఇట్టివి తండోపతండములుగా చేయబడుచున్నవి వీటి యుద్దేశము ప్రజలలో వీటివిషయమై శ్రద్ధయెక్కువ కలుగజేయుటయే అన్నియును చేయుచున్నారు కాని గ్రామజనుల స్థితిగతులకై యిట్టివేల చేయరో యని పలువురనుకొనుచుండ గతవారమే "హైదరాబాదు గ్రామపునర్నిర్మాణసంఘము" వారు ఒక మంచి ప్రణాళికను సిద్ధముచేసినారని విని అత్యంతానందములో మునిగిపోతిమి. అయితే యీ "గ్రామపునర్నిర్మాణ సంఘము" ఎక్కడిది. ఎవరు స్థాపించినారు ప్రభుత్వసంఘమా ప్రజాసంఘమా దీని కార్యాలయ మెచ్చట ఏమైనా విషయాలు విచారించుకొనవలసినవిగా నుంటే ఎవరికి వ్రాయవలెను ఈ వివరాలేమియు తెలియరాలేదు. స్థానిక పత్రికలలో వచ్చిన యీ వార్తను అనిమంచిదిగా నున్నదని ప్రకటించితిమి కాని తత్సంబంధ వివరాలు తెలియజేదేయని విచారపడుచున్నాము. ప్రభుత్వమువారొక గ్రామపునర్నిర్మాణ నివేదికను గతసంవత్సరము ప్రకటించియుండిరి. ఆనివేదికా సంబంధపు కమిటీయే యీ ప్రణాళికను సిద్ధముచేసినదో యేమో చెప్పజాలము అయితే యీ కమిటి పసలీనిబట్టిగాక ౧౯౪౧ సం॥ క్రీస్తుశకము ననుసరించి పనిచేయుచున్నందున మరల సందేహము కలుగుచున్నది

ఎవరైతే యేమికాని ఈ సంఘమువారి కార్యక్రమము చాలా ప్రశంసనీయముగా ఉన్నది తుదకీనాడు గ్రామాలపై అభిమానం కొందరికైనా బాగా కలుగుచున్నదని నమ్మవచ్చును ఉత్పత్తిచేయువారు, నగరవాసులకు భుక్తినిచ్చువారు, వారికి సర్వసౌకర్యాలుకూర్చువారు గ్రామవాసులే గ్రామవాసుల పన్నులు, వారిధాన్య వ్యాపారములవలన వచ్చుసుంకాలు, వారు కల్లుసారా త్రాగుటవలన వచ్చు అబ్కారీ ఆదాయము, నగరాలలోని సిమెంట్లకు, బంగ్లాలకు, విద్యా వైద్యాలయాలకు, అధికారుల పెద్దపెద్దజీతాలకు ఇట్టి ఖర్చులకు వ్యయమై విశేషంగా సాయపడుచున్నవి గ్రామవాసులకునూ నగరవాసులకంటే సౌకర్యాలలో సగము సౌకర్యాలైనా కలుగునట్లు చేయుట ధర్మమైయుండును

గ్రామపునర్నిర్మాణ సంఘమువారు ఇక రెండుమాసములతర్వాత చేయదలచిన కార్యక్రమము చాలా బాగాఉన్నది వారు కొన్నిలఘుపుస్తకాలు అచ్చువేయుచున్నారు [illegible] ముద్రింతునని తెలిపినారు ఇదిమొట్టమొదటి విశేషము వారుఅయిదు లఘుపుస్తకాలు ప్రచురింపనున్నారు. అవన్నియు వ్యవసాయసంబంధమైనవే ఆరోగ్య సంబంధమైనవికూడా ముఖ్యముగా కలరా, టైఫాయిడ్, మలేరియాలను గురించి నీటినుండి వ్యాపించు రోగాలనుగురించి లఘుపుస్తకాలుకూడా రెండు ప్రచురించిన బాగుండెడిది.

ప్రతిగ్రామంలో ఒకబడినిస్థాపించి అవిద్యను పారదోలుటకూడ వీరిప్రణాళికలో నున్నది ఇది చాలాగొప్పసంగతి నిజముగా ఈపనిని చేయదలచిన అన్నిగ్రామాలలో [illegible] తోడ్పడవలసియుండును చెప్పేవారు నచ్చచెప్పితే వారు కొంత వ్యయాన్ని భరించుకొనగలరు. ఇంకొక ముఖ్యవిషయమేమనగా రాష్ట్రమంతటను జనవరి మొదటివారములో " విద్యావారం " అను ఉత్సవమును చేయనున్నారట విద్యావారం అనుటకు మారుగా " గ్రామాభివృద్ధివారం " అనిచేసినబాగుండును ఆవారముదినాలలో ఒక్కొక్కదినం ఒక్కొక్క విషయాన్నిగురించి సభలుచేసి ప్రజా ప్రబోధము కలిగించితే బాగుండునని తలతుము ఆరోగ్యము, పారిశుధ్యము, గ్రామ పరిశ్రమలు, విద్య, అను విషయాలను గురించి ప్రధానంగా యీ రానున్న విద్యావారంలో ప్రచారంచేయుట బాగని మా అభిప్రాయం ఇట్టి "వారం" ఉత్సవం విజయవంతమగుటకు హిందువులు, ముసల్మానులు, అధికారులు, ప్రజలు ప్రజాహితసేవకులు అందరున్నూ కలిసి పనిచేయవచ్చును దీనిమూలాననైనా మతవైషమ్యాలు తగ్గిపోవుటకు ఒక కారణ మేర్పడగచ్చును

ఉపవాస వ్రతాలు

వరంగల్‌లో రెండువారాలనాడు శ్రీరావు [illegible] సత్యనారాయణగారి అధ్యక్షతలో జరిగినసభయందొక నిర్ణయము చేయబడినదట అదేమన ప్రభుత్వమువారు ప్రజలహక్కులను ఇయ్యకుండిన ఉపవాసవ్రతాలుచేయవలెనని నిర్ణయించినారని పత్రికలలో వ్రాసినారు ఇందెంతనిజమున్నదో వరంగల్ విశేషములు తెలుపగలరు

పల్లెలో పోలీసులపై తిరుగుబాటు

[illegible]

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ వార్షికోత్సవం

లెఫ్టినెంట్ కర్నల్ శంకరశాస్త్రిగారి అధ్యక్ష్యము

(స్వవి)

హైదరాబాదు (దక్కన్), అజూరు ౩౧ ౪ నవంబరు సోమవారమునాడు హైదరాబాదునగరములో పైగ్రంథాలయవార్షికోత్సవ సంరంభములో సభజరిగెను హాలునిండుగా జనులు కిక్కిరిసియుండిరి అధ్యక్షులు లె కర్నల్ శంకరశాస్త్రిగారు వీరుబొలారం మిలిటరీలో డాక్టరుగానున్నారు విరుస్వచ్ఛమైన తెనుగులో ముప్పావుగంటమాట్లాడినారు వీరిభాషాభిమానము అత్యంతముగనుండినది

సభాప్రారంభములో శ్రీకాశీ కృష్ణాచార్యులవారుసంస్కృతభాషాప్రాశస్త్యమునుగురించి పావుగంటసేపుసంస్కృతంలోనే మాట్లాడిరి తర్వాత కార్యదర్శిగారు గ్రంథాలయనివేదికను చదివిరి తర్వాత శ్రీమాడపాటి హనుమంతరావుగారుగ్రంథాలయస్థాపనము నాటినుండి నేటివరకుజరిగిన గ్రంథాలయాభివృద్ధినిగురించి శ్లాఘించిరి, ఆటుతర్వాత అధ్యక్షులవారు ఉపన్యసించిరి అధ్యక్షులవారిట్లుమాట్లాడిరి,

"తెనుగుదేశములో సుమారు ౪౦ ఏండ్లకిందట [illegible] భాషాపరివర్తనముకలిగించినవారిలో ఆదిపూడిసోమనాథరావుగారొకరు వారుసారస్వతసాంఘిక సేవఅపారంగాజేసినారు. తర్వాత కె వి లక్ష్మణరావుగారు విజ్ఞాన చంద్రికామండలి స్థాపించి తద్వారా చాలా గొప్పసేవజేసినారు

ఈరాష్ట్రంలో మతాంతరం భాషాంతరంచాలా ఉన్నదనివిదేవారుగాని [illegible] మంచిభాషాసేవచేయుచూ ఉన్నారులకు చాలా ఆనందమైయున్నది గ్రంథాలయంఅభివృద్ధికిరావలెనంటె పండితులు తాము చదివినతర్వాత ఊరక ఇండ్లలో మూలల పారవేయక ఆగ్రంథాలను గ్రంథాలయాలకియ్యవలెను ఈగ్రంథాలయానికిద్రవ్యసహాయం చేయవలెను తిలకుగారుపై సాధనములు చేసినట్లుగా వసూలుచేయవలెను" అనిచెప్పిరి

తర్వాతసంగీతసభజరిగెను ఆటుతర్వాతనూతనయెన్నికలుజరిగెను వాటఫలితములు గ్రంథాలయాధికారులు ప్రకటింతురు

* * *

నివేదిక

నివేదిక సంవత్సరమునందు భాషానిలయపోషకులలో ఒకరైన పండిత ఆదిపూడి సోమనాథరావుగారును, పూర్వకార్యనిర్వాహక సభ్యులైన కంభెంకటరమణమ్మగారును స్వర్గస్థులైరి స్వర్గీయ సోమనాథరావుగారు నిలయమునకు చేసినసేవఅపారము ఆసన్నమరణమును తెలుసుకొని, శరీరబాధను లెక్కచేయక ప్రజాహితంస్థలకు యథాశక్తిదానములుచేస్తూ భగవదాజ్ఞను నిరీక్షించిన కంభెంకటరమణమ్మగారు [illegible] వారునిలయమునకు ఒకఆల్మైరాను ప్రసాదించిరి

సభలు-సమావేశములు

నివేదిక సంవత్సరమున ౩౦వ వార్షికోత్సవమును పోతనవర్థంతి-సారస్వతసప్తాహమును, ౧౨ సార్వజనిక సభలును, ౧౦ కార్యనిర్వాహకవర్గ సమావేశములునుజరిగినవి నిర్ణీతసంఖ్యగల సభ్యులురానందున ౩ కార్యనిర్వాహక సభలు నిలిపివేయబడినవి

ఈసంవత్సరసభలలో సారస్వతసభలతోపాటు ఆంధ్రులసర్వతోముఖాభిరుచికితోడ్పడగల ఇతరవిషయికసభలనుకూడ సమావేశపరచినాము

ఈసంవత్సరకార్యక్రమంలో ముఖ్యమైనది బమ్మెరపోతరాజకవివర్యుని వర్థంతిని ఆరంభించుట ఇదివరలో భాషానిలయమునందు నన్నయతిక్కన, కృష్ణదేవరాయ, వీరేశలింగ, లక్ష్మణరాయ వర్ధంతుల ఆచరణలో ఉంటున్నాయి. భక్తాగ్రేసరుడైన పోతనామాత్యుని జన్మోత్సవము ప్రారంభించుట ఆవశ్యకమాయెను. దీనితోపాటు ఆంధ్రభాషలో ఇదివరకుజరిగిన [illegible] వృద్ధినికూడా నిరూపించి [illegible] శ్రోతలకు కలుగుతుందనే ఆశకలిగింది సారస్వతసప్తాహప్రయోజనమిదియే పోతనవర్థంతిసందర్భంచి 'తెలుగుతల్లి' సంపాదకవర్గమువారొకప్రత్యేకసంచికనే ప్రకటించి భాషానిలయముయొక్క కృతజ్ఞతకు పాత్రులైనారు. పోతనవర్థంతికి అధ్యక్షతవహించిన డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి ఉత్తమపాండిత్యజ్ఞానము, నిరాడంబరత్వము భాగ్యనగరాంధ్రులు మరచిపోరు. [illegible]

ప్రజాసంఘాల శాసనము

హైదరాబాదు (దక్కన్) [illegible] నాలుగుసంవత్సరాలక్రింద రాజా బహద్దరు బిశ్వేశ్వరనాథ్‌గారు హైదరాబాదు శాసనసభలో సభ్యులుగానున్నప్పుడు ఒక శాసనంప్రవేశపెట్టిరి ఈరాష్ట్రంలోచాలా ప్రజాహితసంస్థలున్నవి వాటిద్రవ్యము ఉత్తరోత్తరస్థిరచరాస్తులవిచారణ సక్రమంగాజరుగుటకు [illegible] కొన్ని నిబంధనలుండవలసియుండెను బ్రిటిషిండియాలో పబ్లిక్‌సొసైటీశాసనము అనునట్టిది ౧౮౬౦ లోనే అమలులోనికి వచ్చెను. ఆ క్రిందటనే కావింపబడియుండెను. పైనాటుసు శాసనముకూడ ఏనాడో కావించియుండిరి, బిశ్వేశ్వరనాథుగారి శాసనమును శాసనసభవారు ఆమోదించి మహా నిజాంప్రభువుగారి అంగీకారానికిగాను నాలుగుఏండ్లక్రిందట పంపించియుండిరి దానిని శ్రీవారిప్పుడు అంగీకారంతమసంతకమునుచేసి శాసనమగుటకై అనుజ్ఞప్రసాదించియున్నారు,

ఇక ముందు శాసనానుసారము సారస్వత సాంఘిక మతసంబంధమగు సంఘాలన్నియు ౫ మందికంటె ఎక్కువ మందితోకలిసి స్థాపింపబడినట్లైనచో రిజిష్టరీచేయింపకోవలసియుండును,

ఈసంఘాలసంబంధముకలవారు జాయింట్ స్టాక్ కంపెనీల రిజిస్ట్రారువద్దకుపోయి సంఘముయొక్కఉద్దేశములు, నిబంధనలున్ను, సంస్థాపకులపేరులున్ను తెలుపుతూ ఆసంఘాలను రిజిస్టరుచేయించుకొనగలరు రిజిస్ట్రేషనుఫీసు ౫౦రూ, వరకుండును. ఈసంఘాలు ప్రతిసంవత్సరమున్నూ కార్యనిర్వాహకవర్గంవారు పేరులను తెలుపుచుండవలెను, సభ్యులబాకీలవిషయమై కచ్చేరీలలో వ్యవహారాలుచేసిరాబట్టుకొనవచ్చును వివాదములన్నికూడ జిల్లాలలో జిల్లానాజింకచ్చేరీలలోనూ నగరంలో ప్రధాననగరన్యాయాధికారి సముఖమునపరిష్కరింపబడును

హైదరాబాదు స్త్రీల యుద్ధసహాయము

హైదరాబాదు (దక్కన్) నవంబరు ౪

౨౮ అక్టోబరునాడు సైనికసహాయక స్కంధము వారు సైనికులసౌఖ్యనిమిత్తమై నాలుగుపెద్దపెట్టెలలో వివిధవస్తువులను రవానాచేసిరి అందలి వస్తువులలో ఈక్రిందివికూడావుండెను

తువాలాలు, బ్యాండేజీలు, లాగులు, గౌనులు, దిండ్లు, చేతిగుడ్డలు, మఫ్లర్లు మున్నగునవి యుద్ధసహాయక స్త్రీసమాజమువారు ఈ విధంగా తోడ్పడినవారందరికిని తమకృతజ్ఞతను తెలుపుచున్నారు.

సభ్యులు

సంవత్సరారంభమున సంఖ్య	౨౩౬
క్రొత్తగాచేరినవారు	౫౪
చాలించుకొన్నవారు	౫౨
సంవత్సరాంతమున సంఖ్య	౨౮౧

ఇందులో ౧౧౧ సభ్యులును, ౭౦ సభ్యురాండ్రును కలరు

గ్రంథాలయము

భాషానిలయములో సంవత్సరాంతమున తేలిన గ్రంథసంఖ్య ౪౦౩౨

ఆంధ్రగ్రంథములు	౩౦౧౦
సంస్కృత ,,	౫౨౧
ఇతరములు ,,	౫౦౩
మొత్తము	౪౦౩౨

నివేదిక సం॥లో కొన్న గ్రంథసంఖ్య	౧౧౩
దానముగా లభించినవి	౧౨౫
క్రొత్తగాచేరినగ్రంథములు	౨౩౮

నివేదిక సంవత్సరములో సభ్యులు గ్రంథాలయమునుండి చదువుటకై కొనిపోయిన గ్రంథములు ౪౮౧౧ సంవత్సరాంతమున సభ్యులవద్ద నిలువున్న గ్రంథములు ౫౫

స్వర్గీయ పరిమి [illegible] దేవిగారి జ్ఞాపకార్థము వారి తల్లిగారిచ్చిన రు ౫౦ల విరాళముతో మేలురకపు గ్రంథాలు వేయించినందున [illegible] చిరకాలమునకైనను భాషానిలయము తన కర్తవ్యము నెరవేర్చింది

నిలయమునకు చెందినయిండ్లమీద నెలకు ౨౫ అద్దెవచ్చుచున్నను ఈద్రవ్యము [illegible] విశేషమరమ్మతునుతెలుకు కోరుచున్నవి [illegible] పరిపోయిన [illegible] ఆదాయము [illegible] వ్యయముచేయవలసివచ్చుచుండి

మొత్తము ఆదాయము	౧౮౯౭_౮_౧
మొత్తము వ్యయము	౧౨౬౫_౮_౭

నాందేడు ఘోరాలు

నాందేడులో అల్లరులు జరిగినతర్వాత పత్రికలలో వాస్తవతలేకుండా అబద్ధపువార్తలు విశేషముగా వ్రాయబడుచువచ్చినవి

ఇప్పుడు నాందేడు ఘోరాలలో పాల్గొన్నవారని పట్టుకొనబడిన నిందితులవిచారణ న్యాయస్థానములో జరుగుచున్నది.

జిల్లా పోలీసుఅధికారులైన యస్ [illegible] రెడ్డిగారు ఒకనెలగినాల సెలవుపై హైదరాబాదుకు వెళ్లియున్నారు

జిల్లానాజింగారి కోర్టులో ఫతేమహమ్మదు అనుఖాన్సారు ఆత్మహత్య చేసుకొన్నవిషయంలో దానికారణం విచారించబడుచున్నది అందుమంతెజింసాక్ష్యం [illegible] కొనబడెను అతడిట్లు చెప్పెను [illegible] నాడు మహదేవు గాండ్లవానియింటిలో డాకాజరిగెను దానిసంబంధముములో ఫతేమహమ్మదుపట్టుకోబడెను తనయింట్లో దొంగిలించినసామాను చూపిరనుకొనని అతడు [illegible] తనయింటికిమమ్ము తీసుకొనిపోయెను తనయింటిలో నొకపెట్టెలో దాచియుంచిన దొంగసొమ్మునుచూపించెను అటుపై మేము యిల్లుశోధించుచూఉండగా అతడు మాడుమారులు పొడుచుకొన్నాడు అప్పుడే పంపువానామాచెనీ ఆసుపత్రికి తీసుకొనిపోతిమి అప్పుడుగాయం చాలకొద్దిపాటిగానే ఉండెను రక్తముకూడా కొద్దిగానే వచ్చెను కాని అతడు ఆసుపత్రిలో చనిపోయెనని చెప్పెను మరల విచారణ ముందుజరుగును

ఖూనీడాకాలకేసులు మున్సిఫీలోవిచారణకై పంపబడినవి.

పాల్వంచ సంస్థానము

ఆంధ్రనాయకుల ఆగమనము

(స్వకీయవిలేఖరి)

౨౮-౧౦-౫౦ంతారీఖున నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభాధ్యక్షులైన శ్రీమందుముల రామచంద్రరావుగారు, శాసనసభ్యులైన శ్రీనరసింగరావుగారు, మండలసంఘాధ్యక్షులైన శ్రీ పర్చురంగారావుగారు శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుగారు మున్నగువారు తమపర్యటనసందర్భమున యిల్లిందునుంచి సరాసరి భద్రాచలము వెడలి, భగవద్దర్శనముచేసికొని బూర్గుంపాడులోనాగి పాల్వంచతాలూకా ఆంధ్రజనసంఘమువారి వినతిపత్రమునుస్వీకరించి, సాయంకాలం ౩గంటలకు పాల్వంచకువిచ్చేసి శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషానిలయమును సందర్శించిరి గ్రంథాలయపక్షమున సన్మానపత్రము సమర్పించబడి నాయకులెల్లరు పూలమాలలచే నలంకరింపబడిరి ఆంధ్రవాఙ్మయసేవాసమితిసభ్యులగు సాహిత్య విద్యాప్రవీణ శ్రీ శ్రీ మృత్యుంజయసోమయాజిగారు తమపద్యపూర్వకమైన "సుమాంజలి" నర్పించిరి పిమ్మట ఆంధ్రమహాసభాధ్యక్షులుకేచి అతులసన్మానించినందులకు తమకృతజ్ఞతను వెల్లడించుచు, ఆంధ్రమహాసభోద్దేశములగురించి ఆంధ్రభాషావశ్యకతగురించి కొంతప్రసంగించిరి ఇంతచిన్న పల్లెటూరిలో స్వరభవనముతో ఈగ్రంథాలయమును కొనసాగించుచుండుట, శ్రీయుతశర్మగారు చిరకాలమునుంచి ఈప్రాంతమున భాషాప్రబోధమొనరించుచు, గ్రంథాలయోద్యమమును ప్రోత్సహించుచుండుట పత్రికాదులమూలమున ఎక్కువగా తెలుసుకొనుచుండెడివారమనియు, మరియు ఆంధ్రవాఙ్మయసేవాసమితి నేర్పరచి కొన్నెరవంటి యుత్తమసాహితీసంపుటిని "ఉదయిని"వలె ఆవరించి శతావధాని వేలూరిశివరామశాస్త్రిగారివంటి విద్వత్కవులను యీపల్లెటూళ్లకురప్పించి భాషాప్రబోధమొనరించుచు భాషాగౌరవమును నిలబెట్టుచున్న శ్రీశర్మగారికృషి ప్రశంసనీయముగునున్నదని సెలవిచ్చుచు కార్యోత్సాహమును కలిగించిరి పిమ్మట శ్రీపర్చురంగారావుగారు, తమ కార్యక్రమములో పాల్వంచకువచ్చుట లేకపోయినను, చిరకాలమునుండి ఈసంస్థానమున నింతటిప్రబోధమును కలిగించిన శ్రీశర్మగారిట ఉద్యోగవశమున నున్నను మరపించుటారుగా నుండలేదుగనక నారిభాషా పరిశ్రమను చూడకుండ వెళ్లుట ధర్మముగానుండదనితలచి ఇటకూడ నాగితిమనియు జిల్లాసంఘముతో తెరకిఒడియున్న ప్రాంతమున [illegible] అందరెల్లరితోడ్పాటును అపేక్షించుచుంటిమనియు నుడివిరి పిమ్మట శ్రీవనం వెంకటనరసింహారావుగారు అతిథులకందరికీ ఉపాహారములనొసంగిరి తిరిగి సాయంత్రికి యిల్లిందు వెడలిపోయిరి మన రాష్ట్రమున ఆంధ్రమహాసభ పుట్టినపిమ్మట ఈసంస్థానమునకు నాయకులువచ్చుట కిదియే ప్రథమము అయినను వారలనుచితరీతి సన్మానించి నూతనోత్సాహమును వెల్లడించిరి ఇటులనే ఈప్రాంతీయప్రముఖ పెల్లరేకీభవించి జిల్లాసంఘసభ నీప్రాంతమున జరుపుటకు పూనుకొనవలెనని కోరుచున్నాము.

రాయలసీమ బహద్దర్‌యార్జంగు

(హైదరాబాదు(దక్కను) ఆజాదుకేం

నవాబ్ బహద్దరుయార్జంగు బహద్దరు గారు మక్కామసీదులో శనివారమునాడు నమాజు తర్వాత హైదరాబాదు దినోత్సవ సందర్భంలో రాయలసీమ హైదరాబాదురాజ్యానికి తిరిగి అప్ప చెప్పవలసినదేఅని గట్టిగాపూని చెప్పినారు- వారి ట్లుపన్యసించిరి- "గాంధీగారు ఇటీవల వారి జనల్లో వ్రాసిన "హైదరాబాదు" అను వ్యాసం లోనివిషయాలు తాను ఢిల్లీనుండి వచ్చునప్పుడు రైలులో గాంధీగారు తనతో మాట్లాడినవిషయాల నే వ్రాసియుండిరి- రాయలసీమను నా పసు యిచ్చేదాంట్లో రాయలసీమ ప్రజలఅభిప్రాయం కనుక్కో వాలెఅని అంటారు- అయితే మేము రాయలసీమను ఇచ్చివేసిననాడు అట్లుచేసియుంటిమాయని? విదేశపరిపాలనకంటే ఆ రాజ్యాన్నే పసందు చేస్తానుఅని గాంధీగారన్నారుకదా! అట్లయితే సరాజకంగా ఉండే దేశీరాజ్యం క్రింద వచ్చేదానికి ఏమిఅభ్యంతరంపుంది- రాజు గాంధీగారన్నట్లు ప్రజాసేవకుడే కాని ఆతని నిర్వచనం ప్రకారం రాజు దిక్కులేనివాడుగాను కీలుబొమ్మగాను ఉండజాలడు- ఇస్లామీ శాసనప్రకారం ఖలీఫాను ప్రజలనుండిలభించి సర్వశక్తులున్నాకలవు- ఎవరైనాకాని మహుప నిజాం ప్రభువుగారియొక్క లేక ఏయితర ముస్లిం రాజుయొక్క గాని అధికారాన్ని తగ్గించేదానికి ప్రయత్నించినసూసరే నేను దాన్నికడతేరుయ్యను-పట్టాభిసీతారామయ్యగారు రాయలసీమయొక్కయు సర్కారుల యొక్కయు పట్టాను మొగలురాజులిచ్చినారని అన్నారు- అదిసరికాదు- నిజాములీఖాను సనదిచ్చినారు-

—

యుద్ధరంగమునకు మైసూరు సేనల నంపుట

మైసూరుకొల్వలపు సేనలోని మొదటిబెటాలియనును యుద్ధరంగమునకు సాగనంపుసందర్భమున మైసూరుమహారాజా గారు సైనికులనుద్దేశించి నవంబరు ౨- తేదిన బెంగుళూరులో నిట్లు చెప్పిరి — "ప్రపంచమంతటి సైనను గతి క్రొర్యమును మాపుటకై చేర్చబడిన సేనలను ప్రతిఘటించి సత్యమును న్యాయమును గౌరవమును, కాపాడనిలుపుచున్న సేనలు ప్రపంచమందు అనేక భాగములలో చేయుచున్న ప్రచండమైన యుద్ధములో పాల్గొనుటకై మీరు ఈ సంస్థానమునుండిపోవుచున్నారు"

మహారాజాగారు మైసూరుసేనలుపోయిన పూర్వసంగ్రామములలో చేసిన సేవనుప్రసంగించి, ఇపుడుపోవుచున్న బెటాలియనుకు అన్నిపనులలో జయముగలుగుగాకయని కోరిరి-

—

ప్రధాన మంత్రిగారికి అరవింద యోగి దర్శనము

సర్ అక్బర్ హైదరీగారు పుదుచ్చేరిలో శ్రీ అరవింద యోగిగారి దర్శనంచేసికొని అచ్చటినుండి మద్రాసుకు వెళ్ళి అచ్చటినుండి హైదరాబాదుకు వేంచేసియున్నారు-

—

డాన్యూబునదిలో బ్రిటిషు ఓడలు

రుమేనియా వశపరచుకొనుట

రుమేనియా ప్రభుత్వమువారు సాజిలు క్రేరణచే, రుమేనియాకు సంబంధించినీళ్లలోనుండిన బ్రిటిషు ఓడలను తమవశమైనట్లు ఒక క్రొత్తవార్త ఆజ్ఞను జారీచేసినారు ఇంగ్లుచేత బ్రిటిషువారి ఓడలు ౨౦ రుమేనియావారికిపోవును వీటిలో రెండు పెట్రోలుచమురుగొనిపోవుఓడలు అవు ఇంతేగాక బ్రిటిషువారి జెండాగల్గిన ౨౫ ఓడలుకూడ రుమేనియావారివశమై, వారిసైనిక కార్యములలో ఉపయోగించబడగలవు క్రమంగా ఈఓడలు జర్మనీ చేతులలోపడుననికూడ భయపడవచ్చును,

ఫ్రెంచి ఓడలు

ఇదేవిధంగా డాన్యూబునదియందలి ౪౪ ఫ్రెంచిఓడలుకూడ రుమేనియాచే వశపరచుకొనబడినవి వీటిలో ౪ పెట్రోలుగొనిపోవు ఓడలున్నవి ఈ ఫ్రెంచిఓడలను బ్రిటిషుపతాకముక్రింది కి తెచ్చునట్లుగా పోయినజూను ౧౭వ తేదిన బ్రిటిషువారును, ఫ్రెంచివారును ఒక ఒడంబడికగా వించుకొనిరి కానిఅఒడంబడికప్రకారము ఫ్రెంచిఓడలను బ్రిటిషువారిపరముచేయకముందే ఫ్రాన్సుఓడెను అప్పుడు రుమేనియాఅధికారులు ఆ ఫ్రెంచిఓడలపై బ్రిటిషు జెండాలెత్తనీయకరు మరియుఆఓడలను తామే తెచ్చుకొనిరి

గ్రీకు ఓడలు

ఇప్పుడు ౨ - ౭ పెలు గ్రీకు ప్రభుత్వమువారి అనుమతిపై డాన్యూబునదిలో తిరుగుచున్నవి ఇవి కూడ రుమేనియాపరము గానున్నవి

బ్రిటిషువారు ఈ చర్యలు అంతర్జాతీయన్యాయాతిక్రమణ గానున్నవని రుమేనియావారితో పోటిపెట్టుకొనినారు

ఇంతేగాక జర్మనీ ఏదోఒక సామ్రాజ్యంతనకెంతో అవసరమైనఓడలకు ఇట్టిదురాక్రమణచేయు చుటకు రుమేనియా చర్యలచే వీలగుచున్నది

—

నైజాముకొండపల్లి వార్త

హైదరాబాదు(దక్కను) ఆజాద్యం పండితజ [illegible] గారి ఆహ్వానము విన్న మరునాడు సికింద్రాబాదులో హైదరాబాదులో [illegible] మందిదుకాణములు మూసివేసిరి

—

ప్రకటింపబడని వార్తలు

ఈ క్రింది [illegible] వార్తలను ప్రకటించలేనందుకు విచారపడుచున్నాము —

౧ దివాన్‌బహదూర్ రామగోపాల్ గారి పనివాండ్రకష్టములు (వ్రాసినవారి సంతకము, విలాసములేదు)

౨ గద్వాలసంస్థానంలో గోలుగేటు పరిస్థితి (వ్రాసినవారి సంతకము, పూర్తివిలాసము లేదు)

౩ సదాశివపేట విజయదశమి ఉత్సవాలు (ఆలస్యంగా దీపావళి నాటికి వచ్చినది)

౪ ఎల్లారెడ్డి తాలూకా కొలమానపరిస్థితులు (విశేషమేదియు లేదు)

౫ ఆంధ్రమహాసభ నాయకులకు విజ్ఞప్తి (సరిగా అర్థముగుటలేదు)

౬ కోహింగర్ ఆర్యసమాజము వారి దయానంద నిర్యాణదినము

౭ నిరాధారప్రకటనను ఖండన (వ్రాసినవారిసంతకము, విలాసములేదు)

౮ బీబీనగర్ బాలికా పాఠశాల (క్రొత్తగా విశేషమేదీలేదు)

౯ ఆత్రాపుబల్దాజిల్లాలో పెద్దమంగళవరంలో వాంతిభేదులు—అమ్మవారిగి మృత్యు (ఇందులో నివార్త చాలాపాతది తక్కినవిషయములో విశేషములేదు)

—

హైదరాబాదు బజారు ధరలు

తేది ౬-౧౧-౪౦ వ

పల్లా ౧కి ౧౨౦ సేర్లకొలత

సరుకుల్ని వాటిలే

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచిడిసాంబర్లు	[illegible]	[illegible]	౦
సంబర్లు	[illegible]	[illegible]	[illegible]
ఢిల్లీభోగాలు	[illegible]	[illegible]	[illegible]
రాంసాగర్లు	[illegible]	౦	[illegible]
నాసక్రాం	[illegible]	[illegible]	౦
అర్కాటి	[illegible]	[illegible]	[illegible]
కోనామణి	[illegible]	[illegible]	౦
బుడమలు	[illegible]	[illegible]	[illegible]
జేరాకర	[illegible]	[illegible]	[illegible]
గోధుమ	[illegible]	[illegible]	౦
బన్సీ	[illegible]	౦	[illegible]
అమ్మకరి	[illegible]	౦	[illegible]
పోటియా	[illegible]	౦	౦
ఎర్రగోధుములు	[illegible]	[illegible]	౦
జొన్నలు	[illegible]	[illegible]	౦
తెల్లజొన్నలు	[illegible]	[illegible]	౦
పచ్చజొన్నలు	[illegible]	[illegible]	౦
మడికట్టుజొన్నలు	[illegible]	—	౦
శనగలు	[illegible]	[illegible]	౦
కందులు	[illegible]	[illegible]	౦ నుంచి
	[illegible]	[illegible]	౦ వరకు
మినుములు	[illegible]	[illegible]	౦
అంకలు	[illegible]	[illegible]	౦
సజ్జలు	[illegible]	[illegible]	౦
కుసుములు	[illegible]	[illegible]	[illegible]
పప్పు			
శెనగపప్పు	[illegible]	[illegible]	౦
కంది ,,	[illegible]	[illegible]	[illegible]
పెసరశెనగ ,,	[illegible]	౦	౦
ఉంకే ,,	[illegible]	[illegible]	౦
మినుప ,,	[illegible]	౦	[illegible]
[illegible] ,,	[illegible]	[illegible]	[illegible]
బెల్లము	[illegible]	[illegible]	[illegible]
ఉప్పు	[illegible]	౦	[illegible]
ఉల్లిగడ్డ	[illegible]	[illegible]	౦
తెల్లచక్కర [illegible]	[illegible]	[illegible]	[illegible]
దక్కెర మూటు (౪౦ సే)			
జావా ,, ,,	[illegible]	౦	౦
బొంబాయి ,, ,,	[illegible]	[illegible]	౦
మద్రాసు ,,	[illegible]	[illegible]	౦
నిజాం [illegible] ,, ,,	[illegible]	[illegible]	[illegible]
ఎర్ర చక్కెర పల్లా	[illegible]	—	[illegible]
[illegible] చక్కెర ,, (౪౦ సే)	[illegible]	[illegible]	[illegible]
ఎల్లిగడ్డ ,,	[illegible]	[illegible]	[illegible]
అల్లం ,, ,,	[illegible]	[illegible]	[illegible]
మణుగు ౧౨ సే			
కొబ్బెర నూనె	[illegible]	[illegible]	[illegible]
కుసుమనూనె ,,	[illegible]		
నువ్వులనూనె ,,	[illegible]	[illegible]	
వేరుశెనగనూనె ,	[illegible]	[illegible]	[illegible]
పుంటినూనె ,			
కిరోసిన్ (గ్యాస్) ,, డబ్బా ౧కి			
నెయ్యి దిమ్మలుకు ౪౦ సే			
విదరునెయ్యి ,, ,,	[illegible]	౦	౦
తెలంగానా ,, ,,	[illegible]	౦	౦
వనస్పతి డబ్బా ౧కి [illegible]	[illegible]	[illegible]	౦
బంగారు తు ౧కి	[illegible]	[illegible]	౦
వెండి ౧౦౦ తు	[illegible]	[illegible]	[illegible]
తు ౧కి	[illegible]	౦	[illegible]
సగరు ౧కి [illegible]	[illegible]	[illegible]	౦
మారకం			
హాలీ కి కల్దారు	[illegible]	[illegible]	[illegible]
కల్దారుకు హాలీలు	[illegible]	[illegible]	[illegible]
అముపాయి [illegible]	[illegible]	[illegible]	౦
[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]
పప్పు [illegible]	[illegible]	[illegible]	[illegible]

గమనిక —

[illegible] పైధరలు సరియైనవిగా తెలుపుచున్నాము ఆయినను ఏవైన పొరపాట్లుండిన దానికి పత్రికవారు బాధ్యులు కారు [illegible]

—

వెర్రివేంగళప్ప కవిలెకట్ట

వద్దయ్యా! వద్దుస్వామీ!!

"వంగపల్లి నీలకంఠం అనే ఆయన సికింద్రాబాదుసనాతనులకు కార్యదర్శిగాయేర్పడి "నేను ప్రపంచములో ఉన్నాను అని అప్పుడప్పుడూ రహబర్, వఖ్తు, సుబేదక్కన్ పత్రికలలో ధ్వనిచేయుచున్నాడు. అంతా బాగానే ఉన్నట్లుంది కాని మొన్న వ్రాసి ప్రకటించినవార్త యే కొంచెమిశ్రంకారంగా ఉంది. వారు తమ సనాతనులకిట్లు హితబోధచేసినారు "నాయనలారా! మీరు సత్యాగ్రహం చేసేరుసుమా మీ కెవ్వరున్నూ అవిధంగా చేయవద్దండి"

ఎవరన్నారు సనాతనులు సత్యాగ్రహంచేస్తారని బ్రిటిషిండియాలోనైనా ఎక్కడైనా ఎన్నడైనా? వారికి శ్రమయెందులకు. అదివర్ణసంకరమైన గాంధీపని-నీలకంఠం గారూ! మేమంతా సనాతనులము. ఏమాటవినకున్నా యింతమంచిహితవుచెప్పేవాడే యీరాష్ట్రములో యింత వరకుపుట్టలేదండెను. మీమాటప్రకారం వర్తించుకుంటాము. నమస్తే!

దివాలీ

మనం దీపావళిఅంటే హైద్రాబాదు నగరంలోని హిందుస్తానీవారున్నూ, మార్వాడీలున్నూ "దివాలీ" అంటారు. దివాలాఅనే పద మింకొకటిఉంది- ఈపదమువెంటనే మనకు స్ఫురించుచుంటుంది-

ఈసంవత్సరం హైద్రాబాదు మార్వాడీలు మంచిఉపాయంచేసినారు. యుద్ధానికి చందాలిచ్చినారు. దానివారతీసేదానికి "దివాలీ" ఖర్చులు మిగిలించుకొన్నారు. స్వకార్యం, స్వామికార్యం రెండూ నెరవేరినై. వారికిధన్యవాదాలు.

తెలుగా? తెగులా?

మొన్నటిదినం కోటిరెడ్డిగారు తమ ఉపన్యాసాన్ని ప్రారంభించేదానికిముందు యిట్లాన్నారట. మీకు నా తెలుగు అర్థమాతుందో లేదో. యిక్కడ తెలుగులో ఉపన్యాసం ఇచ్చేవారు తమ తెలుగుభాషను ఉర్దూలిపిలో వ్రాసుకొని చూస్తూచుతూ అనివింటూవుంటాము." అని అన్నారట- "తెరకర్యాంద్రము" ఈగతికి వచ్చింది. అయితే యిది కోటిరెడ్డిగారికొక్కరికే తెలిసినభ్రమకాదు. దీనికి మనముకొంత కారణం. కొంత కోటిరెడ్డిగారివంటివారున్ను కారణం అదెట్లయ్యాఅంటే ౧౬ సంవత్సరాల క్రిందట అదిభట్ల నారాయణదాసుగారు వచ్చియుండిరి. వారికిఒక తెనుగుసన్మానమువారు (దానిపేరుమరచిపోయినాను) కాలువలుసమర్పించిరి. ఆ సందర్భములో నారాయణదాసుగారిట్లనిరి. "ఇక్కడ వకూడా తెనుగుబాగా నేర్చుకొంటున్నారు. మన తెనుగువాళ్లు సుమారుగాతన ప్రాంతంలో కూడా ఉన్నట్లుంది" ప్రొఫెసర్ రంగాగారుకూడా సరిహద్దులో వేసవి పాఠశాలకు రెండుసంవత్సరాల క్రిందట వెళ్లినప్పుడిట్లేఅన్నారట ఈ విధంగా బ్రిటిషిండియా ఆంధ్రులభిప్రాయపడుతూ ఉంటారు. అంతేకాకుండా యిక్కడికివారు వచ్చియెవరివద్దయైనాదిగితే వారున్నూఉత్పేక్షతోయూలంకారాలతో యిక్కడి తెనుగువారినీచస్థితిని గ్రహించివర్ణించిచెప్పుతో ఫుంటారు. ఇవ మనముకూడ దీనికొరకుల మెట్టంటే మనరాష్ట్రములో యింకాఆంధ్రులం మనం, మన భాష అంగనం అనేభావంలేనివారలు గాతు కొల్లలుగావున్నారు. వారితుర్కీటోపి మాత్రమూనే ఆ సంగతి తెలిసిపోతుంది- వారు నోరు తెరిస్తేసగం తురకం పాకబెందు, పాకపోయీ, మాటలు గత్తాలవలె జుగ్గజల్లువరాలుకావుంటవి-

అరటిచెట్టు-అరటిపండు

మన తెనుగు భాషాస్థితికి ౨౦ ఏండ్లనాటి ఘట్టంజ్ఞాపకం వస్తున్నది. అదేమంటే ఒక తెనుగు దొరసర్కారీ ... గారికి ముందుగా తెనుగు (ముల్కీజబాన్) పరీక్ష యియ్యవలసివచ్చింది. వారితోపాటు కొందరు తురకలుకూడ ఉండిరి వారికి తెనుగు పండితుడు "బాలబోధ" అను ఓనమాల తెరగతిపుస్తకముయిచ్చి పరీక్షించుమాతఈ తెనుగుదొర వంతువచ్చినప్పుడున్నూ అదే బాలబోధయిచ్చి "చదవండి" అన్నాడు దొరవారికి ఓనమాలయినారావు అపుస్తకాన్ని తెరిచినాడు తెరిచినచోట ఒకఅరటితోట్టుగెలతో నుండుపటంకనపడింది "అరటిచెట్టు, అరటికాయ, అరటిపండు, అరటిఆకు, అరటిపిల్ల అరటిఖోషా" అని అరచి అరచి చదివినాడు అన్నీ సరిగానే ఉండినవి గాని "ఖోషా" అంటేఏమి పదమిదా అనిపంతులుపుస్తకాన్ని మూసినాడు అందులో భాషాలేను తక్కువ మాటలున్నాలేవు ఏమిరా అన్నాడు "మాస్టర్ సాయి, వూహా ప్పా మాకే బచ్చాలో అలీబ్బేలు యాదిచేయించిండ్రు ఈ జమానాలోయాదిచేయటబవాతక్లిఫుఉంటుంది" అనిఏమేమోచెప్పుకొన్నాడు అతడు ఫేల్ అయినాడు పంతులుకునచ్చింది "ఆరోగ్య అవస్థ" లేనపలకుబడిని వినయోగించి పంతులునే నౌకరీ నుండి తీసివేసేఅంతపనిదొరచేసినాడట అయ్యవారు బెదరుకొని అతనికిపాస్ ఇచ్చిపంపివేసినాడట

జర్మనురాజ్యాలపై బ్రిటిషు విమానాల దాడులు

అక్టోబరు ౨౭వతేదినుండి నవంబరు౧వ తేదివరకు బ్రిటిషువిమానాలు జర్మనీపైనను, జర్మనుల క్రిందనున్న రాజ్యాలపైనను ఘోరముగదాడిజరిపినట్లు బ్రిటిషువారు ప్రకటించినారు పగటిపూటకూడ దాడులుజరిగినవట అక్టోబరు౨౭వ తేది పేసువజామునుండి మరల తెల్లవారువరకు బ్రిటిషు విమానాలు బెర్లినులో ఎలెక్ట్రికుపవర్ స్టేషనును, నార్వేసముద్రతీరమువెంట శత్రువుకు సామగ్రిగొనిపోవుఓడలపైనను బాల్టికు సముద్రతీరంనుండి లీప్జిగ్, కలోనులవరకు జర్మనీపైనను సైనికశాఖకు ముఖ్యమైనవాటిపై సెల్లబాంబులు వేసిరి బర్లినుపై ౧౪ గంటలసేపు దాడి జరిగెను నార్వేసముద్రతీరం దాడినుండి తిరిగివచ్చినపుడు బ్రిటిషువిమానాలకు శత్రువు లెదురుకాగా జరిగినపోరాటములో ఒక శత్రువిమానము క్రిందికికూల్చబడెను, రెండు బ్రిటిషువిమానాలు పత్తాదొరకలేదు ఇదేరోజు ఉత్తరసముద్రంలో ఒకబ్రిటిషువిమానానికై వెదకుచున్న మరొక బ్రిటిషువిమానమునకు శత్రువిమాన మొకటికనుపించగా, అది క్రిందికి కూల్చివేయబడెను అక్టోబరు౨౯వ తేదిరాత్రి పశ్చిమజర్మనీలో రైలు, మార్గాలపైనను, ఓడలమార్గాలపైనను, రేవులపైనను బ్రిటిషువిమానాలు బాంబులు వేసెను ఫ్రాన్సుసముద్రతీరంలో ఓడలనిర్మాణస్థలాలపైనను, ఇంకను శత్రువుయొక్క ఇతరనౌకాశ్రయాలపైనను బ్రిటిషువిమానాలు గొప్పచిన్నబాంబులనువేసెను. ఒకశత్రువిమానము, ఒక బ్రిటిషు విమానము ఈదాడిలో నష్టమయ్యెను.

బ్రిటనుపై జర్మను విమానాల దాడులు

బ్రిటనుపై జర్మనువిమానాలదాడులను గురించినవార్తలలో గొప్ప విశేషము లేవియు ఈసారి (అనగా అక్టోబరు ౨౭ నుండి నవంబరు ౧వ తేది వరకు) లేవు

ఈరోజులలో ఉభయపక్షవిమానాల నష్టపులెక్కలిట్లున్నవి,

తేది	జర్మనీ	బ్రిటను
అక్టోబరు ౨౭	౮	౮
" ౨౮	౫	౨
" ౨౯	౩౦	—
" ౩౦	౩	౫
నవంబరు ౧	౮	౬

పెద్దతుపాకుల పెబ్బలు

ఫ్రెంచిసముద్ర తీరమందమర్చబడియున్న పెద్దతుపాకులనుండి ఇంగ్లీషు జర్మనీలు నవంబరు ౧వ తేది మధ్యాహ్నమునుండి సాయంకాలము వరకు బ్రిటను సముద్రతీరమందు డోవరుకడగ్గరపోవుచుండిన కొన్ని బ్రిటిషుఓడలపైన పేల్చెను అగుండ్లన్నియు ఆఓడల చుట్టును పడెనుగాని నష్టమేమియు కలుగలేదని బ్రిటిషువారు ప్రకటించినారు. తర్వాతజర్మను విమానాలు ఆఓడలపైకివచ్చి బాంబులను వేసెను ఇంతలో బ్రిటిషువారి విమానధ్వంసక శతఘ్నులవల్ల అవి పారిపోయెను మరలజర్మనుల పెద్దతుపాకులను సాయంకాలమువరకు అప్పుడప్పుడు పేల్చుచునేయుండిరి. బ్రిటిషుఓడలకు మాత్రము వాటివల్ల నష్టముకలుగలేదట.

హైదరాబాదు మరియు ఇస్లామీదేశాలదినము

కర్నూలునుండి నవంబరు ౧వ తేదిసాయంకాలము ఈ క్రిందివిధముగా తంతిద్వారా వార్త తెలియుచున్నది —

నవాబ్ ఆమీరుల్ ఉమ్రాబహదూర్ నవాబ్ తేల్లాకులఖాన్ బహదూర్, ఉసాఖాన్ సాహెబు సమోజాన్ (పురపాలక సంఘసభ్యుడు)గారలు వరా పేట్ లైన్ మసీదులో శుక్రవారము ప్రార్థనానంతరము "హైద్రాబాదు మరియు ఇస్లామీదేశాలదినము"ను చక్కగా ఏర్పాటుచేసిరి. "అంజుమన్ ముఫీదుల్ ముస్లిమీన్, కర్నూల్" అనుసంఘముయొక్క కార్యదర్శియు, పూర్వపురపాలకసంఘసభ్యుడును అగు మౌలానా సయ్యద్‌షా మొహియొద్దీన్ ఖాదరిగారు అధ్యక్షతవహించి ఇపుడు ఇస్లామీ దేశాలలో పరిస్థితులను వివరించిరి ఇస్లామీదేశాలను అంతరించకుండ నిల్పుటకును, బరారును, ఉత్తరసర్కారులను, దత్తమండలములను మ ఘ శ నిజాంప్రభువుగారికిచ్చుటకును బ్రిటిషువారికి జయము కల్గుటకును— భగవంతునిగూర్చి ప్రార్థనము చేయబడెను

గాంధిమహాత్ముడు ఉపవాసము చేయునా?

గాంధిమహాత్ముడు త్వరలో ఉపవాసము చేయగలడని బొంబాయిలోని కాంగ్రెసు ముఖ్యులు తలచుచున్నారు. అవిషయమైమహాత్ముడు వర్ధాలో నవంబరు ౫వతేదినాటి కార్యకారిణీ సంఘసమావేశములో చర్చచేయగలడట. కార్యకారిణీసంఘసభ్యులుమాత్రము తమ శక్తికొలది మహాత్ముని ఉపవాసమును మాన్పించుటకై యత్నించగలరట.

ఈనవంబరు నెల ౯వతేదినుంచి గాంధిమహాత్ముడు నిరాహారదీక్షను ప్రారంభించునని కార్యసంఘసభ్యులద్వారా తెలియుచున్నది

సత్యమును అహింసనుగురించి నేనుభారతదేశములోను ప్రపంచములో అన్నిదేశాలలోను ప్రజలకందరికినినిరంతరము బోధించుచుండుటకు నాకు వీలు లేకుండపోయినప్పుడు నేను బ్రతికియుండి యేమిప్రయోజనము?” అనిమహాత్ముడనుచున్నాడు హరిజనపత్రికలను నిలిపివేయవలసివచ్చినందున మహాత్మునకు అత్యధికమైన మనస్తాపముకలిగినది” అని మహాత్మునిసన్నిధాన వర్తులద్వారా తెలిసినది

నవంబరు ౫వతేది(ప్రొద్దున మౌలానా అబుల్ కలాంఆజాదుగారు సేవాగ్రామంవెళ్లి గాంధిమహాత్మునితో రెండుగంటలసేపు మాట్లాడిరి అక్టోబరు నెల ౧౫వతేదినుంచి యిప్పటివరకున్నూ జరిగినవిషయాలనుగురించియు, గాంధిమహాత్ముడు మరలనిరాహారదీక్షను పూనతలచుటనుగురించియు, యిటువంటికొత్తపరిస్థితులలో కాంగ్రెసుఉద్యమమునుకొనసాగించుటగురించియు వీరిద్దరుసంభాషించిరని తెలిసినది

వర్ధాలో యీనెల ౬వతేదిని గాంధిసేనాసంఘసభ్యున్నూ, ౭వతేదిని అఖిలభారత చరఖాసంఘసభ్యున్నూ జరుగను రెండుసభలలోను మహాత్ముడు పాలుగొనును

రాజప్రతినిధికి మహాత్మునకు ఉత్తర ప్రత్యుత్తరాలు

ఇప్పుడురాజప్రతినిధికి మహాత్మునకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుచున్నవనికూడ తెలిసినది

అమెరికా

అమెరికాలో అధ్యక్షపదవికి ఎన్నికలసందర్భమునయుండగా అక్కడప్రచారము ప్రారంభమైపోయినది ఇటీవల ... రాత్రిఒక అభ్యర్థియగు ... గారు న్యూజెర్సీలో ఇచ్చినఉపన్యాసములో అమెరికా బ్రిటనుకు కావలసినసామగ్రిని ఇప్పటికంటె ఎక్కువగాఇచ్చుచుండవలెనని చెప్పినారు,

బ్రిటిషువారు ౧౨౦౦౦ క్రొత్తవిమానాలను అమెరికాలో చేయించుకొనే విషయమైవిమాననిర్మాతలతో సంప్రదింపులు చేసికొనుటకు అనుమతికోరినారు అవిషయమునుజిదరములో ఆలోచించి నిర్ణయించవలసినదని రూజ్వెల్టుగారు, ప్రయోరిటీబోర్డు, కారినికోరినారు ఈబోర్డువారుముందు గ్రాబ్రిటనుకు విమానాలనుచేసియిచ్చుటవలన అమెరికాకు వెంటనేకావలసిన విమానాలుదొరకకుండపోయి, ప్రమాద మేర్పడకుండా అనికూడ కనుగొనవలసియుండురు

బ్రిటిషువారు అమెరికాలో అనేకమైన ఫ్రెయిటర్, ఓడలనుచేయించుట్కై ఓడలనిర్మాతలను కోరియున్నారు

కలరా

(ఒకవిలేఖరి)

అత్రాఫుబల్దాజిల్లాలోని మంగళారంలో విజయదశమి మరునటిరోజునుండి కలరా ప్రారంభమయ్యెను ఆనాడు ఇరువురు, మరునాడు పదియారు పదకొండుగంటలవరకు ౧౬ మంది కలరావ్యాధికిలోనుకాగా, గ్రామయువకులుకొంద రొకచోజేరి ఆలోచించి కొంత ద్రవ్యముచేర్చి మందులు తెప్పించి సహాయపడిరి హైదరాబాదునగరమునుండి ఒకడాక్టరునుకూడ పంపించుటకుకోరిరి డాక్టరుగారు వచ్చుటకుముందు యువకులు రాత్రింబగళ్లు రోగులకు మందులిచ్చుచు ధైర్యముపోయినవారలకు ధైర్యము చెప్పుచు చాలమందిని మృత్యుముఖమున బడకుండ తప్పించిరి

ఆదివారము సాయంత్రము ఎప్పులక్ష్మి ... ముఫైొండి ౧౫ పోయి ... యీ వ్యాధి ...

సోమవారం డాక్టరువచ్చి బావులలోపొటాసియం పెర్మాంగనేటు కలిపించి, ఇండ్లలో ఫినైలుతోశుద్ధిచేయించి, జనులకుదాదాపు ౫౦౦ మందికి (గ్రామజనసంఖ్య ౨౦౦౦) టీకాలు యిప్పించి, వయిసమాప్తమగుటచే తాను వెడలిపోయిరి

తర్వాత ... అమ్మవారి కొలుపు పెట్టిరి

హైదరాబాదు రాష్ట్ర మహిళాసభ

౧౪వ సమావేశము

హైదరాబాదు (... ...) ... తేగిం ... బహాదరుగారి అధ్యక్షత క్రింద కొత్తపేటలో ౧౬వ నవంబరు ౧౯౪౦ మంగళవారమునాడు జరుగుచున్నది కార్యక్రమము ... గ ౩–౩౦ గంటలకారంభమగును హైదరాబాద విద్యాసాంఘికాభివృద్ధి మహిళాసభవారు స్త్రీలనందరిని ఈమహాసభలో పాల్గొనుటకై ఆహ్వానించుచున్నారు ఆనాడు ... మలక్ పేటుగూనివేయబడునుకనుక అంతేసమం ... సిద్ధమైన తమస్థలములగూర్చువారలయునని ప్రార్థన. చంటిపిల్లలు ఆయాలు ... రక్తముఖ్య గేటునుండి లోపలికి రావలెను

యుద్ధ ఫ్రంటులలో పెంపు

భారతప్రభుత్వపు క్రొత్తబడ్జెటు అంశాలు

నవంబరు ౫వతేదినాడు క్రొత్తఢిల్లీలో భారతశాసనసభను ... ఈ సమావేశప్రారంభములో భారతప్రభుత్వ ... మంత్రి సర్ జెరిమీరయిస్మన్ గారు భారతదేశ ఆర్థికస్థితి, బడ్జెటు ... తెలిపిరి

యుద్ధపు ఖర్చులవల్ల ... భారత ప్రభుత్వానికి ... ఆదాయము ... సంవత్సరంలో ఒకకోటి ... చెప్పినారు

భారతదేశంలోతిరిగే కవర్లకార్డు ఒక ... బర్మా పార్శిల్ కార్డు ... బ్రిటిషు సామ్రాజ్యదేశాలకు ... ముందరి ... కల్పిన ... ఒకటి ... పెంచుటకు ...

భారతదేశంలోతిరిగే ప్రసాదాల ... (గాంరేటుపై ఒక్కొక్కఅణాయు, ప్రత్యేకటువెళ్లెగరేటుపై రెండేసి అణాలును హెచ్చించబడును. ట్రంకు టెలిఫోనుబిల్లులపై నూటికి ... వసూలు విధించబడును.

భారతదేశపు సైనికవ్యయము

భారతదే ... ఖర్చు ... సంవత్సరం ...

... మంది సేనలో చేరినారు

భారతదేశమునకు శత్రువులు రాకుండ దూరమునుండియే రక్షించుటకై భారతదేశము నుండి ... సైనికు బయటికి పంపింపబడినారు

ఇపుడు భారతీయసేనకు వివిధ ... సంవత్సరాలకిలా ...

విమానాలకుకావలసిన స్పిరిటును ఎక్కువగా ... ఈదేశంలోనే ఉత్పత్తిచేయుటకును చర్యలుగైకొనబడినవి

తన అవసరములను పూర్తిచేసికొని ఈదేశము క్రిందివాటికి ఎగుమతిచేసినది—

చిన్నఆయుధాల మందుసామగ్రి ౧౦ కోట్ల రౌండ్లున్ను, ఫిరంగులమందు రెండులక్షల రౌండ్లున్ను, ౧౫లక్షలకంబళ్ళను, ౧కోటిగజాల ఖాకీ బట్టలు

భారతదేశంలో ఇపుడు తయారయ్యే సైనికుల యూనిఫారములు, కట్టవస్తువులు యుద్ధానికి ముందు సాధారణంగా తయారయ్యే పరిమాణం కంటె ... రెండింతలు ...

ఇవి ఆర్థికమంత్రిగారు తెలిపిన సమాచారాలు

సభకు కాంగ్రెసుసభ్యులు రాలేదు. ముస్లింలీగు ... సభ్యులు ... వచ్చిరి.

కాంగ్రెసు కార్యసంఘసభ

వర్ధా, నవంబరు ౫

కాంగ్రెసు కార్యసంఘ సమావేశం నేడు ౨ గంటలకుసమావేశమయినది. ఆజాదు గారు అధ్యక్షత వహించిరి డా॥ రాజేంద్రప్రసాదు, రాజగోపాలచారి, సర్దారుపటేలు, బుల్లాభాయిదేశాయి పండిత గోవిందవల్లభపంతు, జె బి కృపలాని శంకరరావుదేవు సరోజినిదేవి డా॥ ... మ, జమాలాలు బజాజుగార్లు హాజరైరి

డా॥ పట్టాభి సీతారామయ్య, హరికృష్ణ మెహతాబుగార్లుగూడ ఆహ్వానింపబడి వచ్చిరి

జర్మనీపై బ్రిటిషు విమానాలు

జర్మనీపైనను, జర్మనీకిసంబంధించిన విజితదేశాలపైనను బ్రిటిషువిమానాల దాడులు తీవ్రముగా చేయున్నట్లు బ్రిటిషుప్రకటనలు వర్ణించుచున్నవి నవంబరు౪వతేదిరాత్రి బర్లినులో రైల్వేప్రదేశాలపైనను, మాగ్డబర్గులో చమురుతీయు యంత్రాలపైనను, ఈసెనులో యుద్ధపరికరాలను చేయుయంత్రాలపైనను, జర్మనీజయించిన దేశాలలోని విమానాశ్రయాలమీదను బాంబులువేయబడినవి బర్లినులో ఒకచోట ... మంటలు వ్యాపించియుండెను నవంబరు ౨వతేది రాత్రి శీతోష్ణస్థితి అనుకూలముగా నందువల్ల దాడులు జరుగలేదు నవంబరు ౫వతేదీ కీలుకెనాలులో నౌకలపై బాంబులు వేయబడినవి

ఫ్రెంచిదీవుల ఆక్రమణకై అమెరికా యత్నము

పసిఫిక్ అట్లాంటిక్ మహాసముద్రములలో చేరిన [illegible] సముద్రములోనున్న అమెరికా నౌకాదళము [illegible] చేయుచున్నట్లు నవంబరు ౨వ తేది అమెరికాస్టేటు సెక్రెటరీగారు తెల్పినారు. కొన్ని నౌకలు సెయింటు ల్యూసి ద్వీపదీవికి పోవునని మరిమొకరుచెప్పినారు. ఈ దీవి బ్రిటిషువారు అమెరికాకు కౌలుపై యిచ్చినట్టిది. ఇది ఫ్రెంచివారి మార్టినిక్ అనుదీవి సమీపములోనున్నది. ఈ నౌకలు ఫ్రెంచిదీవులను ఆక్రమించుకొనుట [illegible] కొందరు చెప్పుచున్నారు. మార్టినిక్ దీవిలో ప్రస్తుతం మంత్రిప్రభుత్వ [illegible] అమెరికా పాలనక్రిందికివచ్చుటకై కోరుచున్నారనియు జర్మనీతో ఫ్రాన్సుచేసికొన్న యుద్ధవిరామసంధికి విరోధముగా లేకుండాను, ఈదీవిలో ఫ్రెంచి [illegible], విమాన, సైనిక పటాలములను బ్రిటిషువారికి యివ్వనిపక్షములోను, ఈదీవిలో ఫ్రెంచిపాలనమును తొలగించుటకు అమెరికావారు [illegible] చేసికొనవచ్చునని కొందరు అమెరికనులు చెప్పుచున్నారు.

సింధు హిందూమంత్రుల రాజీనామాను కోరుట

హిందూమహాసభవారి తీర్మానము

అఖిలభారత హిందూ మహాసభవారు నవంబరు ౪వ తేదిన సుక్కూరులో సభచేసి, సింధురాష్ట్రములో మంత్రివర్గము అరాజకమును తొలగించలేకపోయినదనుక, రాష్ట్రీయస్వాతంత్ర్యము భగ్నమైనదనియు, అందుచే హిందూమంత్రులును, సింధు అసెంబ్లీలోని హిందూసభ్యులును వెంటనే రాజీనామాలొసగవలెననియు, గవర్నరుగారు రాజ్యాంగమును ఆపివేసి, శాసన గౌరవమును, శాంతిక్రమములను కాపాడు బాధ్యత స్వయముగా వహించవలెననియు తీర్మానమును చేసిరి.

అమెరికా ఫ్రాన్సుల సంబంధములు

అమెరికా ఫ్రాన్సుల సంబంధములను గూర్చి అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్టుగారు [illegible] పెటెయినుగారికి పంపినలేఖకు పెటెయినుగారిచ్చిన సమాధానమును అమెరికా ఫ్రెంచిప్రభుత్వపు రాయబారియగు హెనేగారు అమెరికా స్టేట్ సెక్రెటరీ గారికి నవంబరు ౪వ తేదిన అందజేసెను.

బర్లినుకు మొలటోవు గారి ప్రయాణము

త్వరలో మొలటోవు గారు బర్లినుకు పోనున్నారని వార్తలు వచ్చినవి. మొలటోవుగారు అక్కడికి చేరుసమయంలో హెర్ వాన్ రిబ్బెంట్రాప్ గారు వెంబడి పోవుదురట, ఆసమయంలో జర్మనీ ఇటలీల విదేశాంగమంత్రులుకూడ కలిసెదరట. అందుకల్ల ఏవో ముఖ్యాలోచనలు జరుగగలవనుకొనుచున్నారు.

మదరాసు కార్పొరేషను మేయరు

ఈసారి మదరాసు కార్పొరేషను మేయరు పదవికి కాంగ్రెసు అభ్యర్థిగ గద్దెగంగయ్యనాయుడు గారిని నిలిపియుండిరిగాని, వారితో పోటీచేసిన యునైటెడ్ మునిసిపల్ పార్టీ అభ్యర్థి వి. వాసుదేవ్ గారే మేయరుగ నవంబరు ౪వ తేది సాయంకాలము కార్పొరేషను సమావేశంలో ఎన్నుకొనబడిరి. కాంగ్రెసు సభ్యుడగు సుబ్రహ్మణ్యంచెట్టిగారు డిప్యూటీ మేయరైరి.

స్పెయిను మంత్రివర్గము వారి ఆలోచన

నవంబరు ౨వతేదిరాత్రి స్పెయిను నియంత జనరల్ ఫ్రాంకోగారు మంత్రివర్గమును సమావేశపరచి ఏదోఒకముఖ్యవిషయమునుగూర్చి ఆలోచించిరట. అంతకుముందు స్పెయిను విదేశాంగమంత్రి సూనర్ గారు స్పెయినులో జర్మను రాయబారిగా ఉన్నవారిని దర్శించి మాట్లాడియుండిరట. అంతకుముందు అక్టోబరు ౩౦వ తేది మాట్లాడియుండిరి. ఏదో ముఖ్యవిషయమునకే సంభాషణలు జరిగెననుకొనుచున్నారు.

ఢిల్లీకి తిరువాన్కూరు మహారాజు

తిరువాన్కూరు మహారాజాగారు, మహారాణి సేతు పార్వతీబాయిసమేతులై నవంబరు ౧వ తేది తిరువేంద్రమునుండి లేచి మదరాసుకుపోయి అక్కడ రెండురోజులుండి పిమ్మట దివాను రామస్వామయ్యరుగారితోను పరివారముతోను నవంబరు ౧౧వ తేదినాటికి ఢిల్లీకి చేరగలరు.

బ్రిటనుపై జర్మనువిమానాల దాడులు

నవంబరు ౧వ తేదినుండి ౪వ తేదివరకు వచ్చిన వార్తలలో బ్రిటనుపై జర్మనువిమానాల దాడుల సంగతులలో గొప్పవిశేషాలు లేవు.

నవంబరు ౧వతేది ఉదయం దాడులలో [illegible] నష్టముయ్యెను. నవంబరు ౨వ తేదిపగలు రెండుసారులు జర్మనువిమానాలు బ్రిటనుపైకివచ్చెను. కాని నష్టము చాలతక్కువ కలిగించెను. కొన్ని జర్మనువిమానాలు థేమ్సునది సముద్రసంగమస్థానంలో ఒకఓడపై బాంబులువేయుటకు ప్రయత్నించెనుగాని ఆఓడపైనున్న విమానధ్వంసకఫిరంగులు [illegible] పోయెను. [illegible] ప్రసిద్ధమైనట్టి [illegible] ఈచారిత్రికభవనాలు బాంబులచే పాడుచేయబడినవి. నవంబరు౪వతేది పగలు [illegible] జర్మనువిమానాలువచ్చి బాంబులు వేసినవి.

ఈరోజులలో కూల్చబడిన ఉభయపక్షవిమానాల లెక్క ఇట్లున్నది:-

తేది	జర్మని	బ్రిటను
అక్టోబరు౩౧	౧౧	[illegible]
నవంబరు౧	౯	౦
నవంబరు౨	౧	౧

ఆగస్టు ౮వతేదినుండి అక్టోబరు అంతమువరకు జర్మనులు ఈదాడులలో [illegible] విమానాలను కోల్పోయిరని బ్రిటిషువారు తెల్పుచున్నారు. [illegible] విమానములను కోల్పోయియుందురు. నవంబరు ౨వతేది అర్ధరాత్రితోను గియువారంలో జర్మనులు [illegible] విమానాలను కోల్పోయిరట. బ్రిటిషువారు [illegible] విమానాలను గోల్పోయిరి.

ఇపుడు బ్రిటనులో విమానాలదాడులనుండి రక్షణకై జనులుదాగెడి స్థానములను ఎక్కువచేయుచున్నారు. అప్పటికికూడ అందరికిని చాలినంతవరకు [illegible] పిల్లలను ఇతరప్రదేశాలకు పంపుటకై కలిసంత్రులు, [illegible]

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనుల యుద్ధము

అక్టోబరు ౩౧వ తేదిన [illegible] ఇటలీవిమానాలతో బ్రిటిషువిమానాలు [illegible] యుద్ధముచేసి - [illegible] ఇటలీవారి విమానాలు [illegible] ౩౦ మంది [illegible] చనిపోయియుందురు. బ్రిటిషు [illegible] ఒక్కడు చనిపోయెను. [illegible]

ఇదేరోజు దక్షిణఅబిసీనియాలో బ్రిటిష్ [illegible] విమానదళములు శత్రుసైన్యములపై బాంబులను, మరఫిరంగులను వేసెను.

నవంబరు ౨వ తేది ఇటలీవిమానాలు [illegible] పైకిదాడిచేయవచ్చినప్పుడు బ్రిటిషువిమానములు ఘోరముగాయుద్ధముచేసెను. మొత్తము నాలుగు ఇటాలీయవిమానాలు ధ్వంసమయ్యెను.

అబిసీనియాలోని [illegible] ఇటలీవారికి సామగ్రిని [illegible] బ్రిటిషువిమానాలు బాంబులువేసెను. ఒకఇటాలీయ విమానాన్ని క్రిందకూల్చెను.

నవంబరు౩వతేది రాత్రి [illegible] బ్రిటిషువిమానాలు బాంబులు వేసెను.

గోలకొండ గ్రంథాలయము

వాణిజ్య గణిత శాస్త్రము

చేతప్రోలి వెంకటరంగారావు గారు,
ప్రతులు, వెల
దొరకు స్థలము } గ్రంథకర్త గారు, తెనాలి

ఈగ్రంథము గ్రంథకర్తగారు చాలా శ్రమతో వ్రాసినారు. ట్రెయినింగు స్కూళ్లలో బుక్ కీపింగు ఒక పాఠ భాగముగా నిర్ణయించినారు. ఆ భాగాన్ని తీసుకొని వారికి ఉపయుక్తపడేవిధంగా దీనిని వ్రాసినారు. ...

చింతాదేవి

అనుమల వేంకటశేషకవి
ప్రతులు
దొరకు స్థలము } ఆంధ్ర జాతీయ గ్రంథమాలకార్యాలయము.

ఇదివీరరసాత్మకమైన బుందేల్ ఖండములోని యొక విషాదభూయిష్ఠమైనట్టి చారిత్రక గాథ. వీరనారీమణియగు చింతాదేవియొక్క దివ్యచరిత్ర, కవిగారికావ్యంలో అలంకారాలు అనుపేరుతో ... భాగాలను ఎన్నుకొని కవితనల్లినారు. శైలి ... భాష గ్రాంథికము. ...

మహాపురుషుల ఉపదేశములు

హిట్లరు, ముసోలినీల సంభాషణ

హిట్లరు, ముసోలినీగారలు అక్టోబరు ... తేదీన ... ఇటలీలో ... సంభాషణ జరిపిరి. ఆసమయములో వారివెంట రిబ్బెంట్రాప్, కౌంట్ సియానో గారలుకూడ నుండిరి. వారు చాలసేపు సంభాషించిరి. ఈసంభాషణలసారాన్ని హిట్లరుగారు ... సమావేశములో తెలుపవచ్చును.

హిట్లరుముసోలినీలకు భేదాభిప్రాయము

హిట్లరుగారు బ్రిటనుతో యుద్ధములో ఫ్రాన్సునుతనపక్షంలో దింపుటకై దానిని అశపెట్టి బుజ్జగించుచున్నట్లు కనపడుచున్నది. పెటెయిన్, లవల్ గార్లతో సంభాషణల అర్థమదియే యని తోచుచున్నది. కాని ఇటలీవారు ఫ్రాన్సును బుజ్జగించి ఫ్రాన్సుసహాయమును పొందుటకిష్టము గాలేనట్లుకొన్ని కసరుచేచినవి. ఈకథలెంతవరకు నిజమో చెప్పలేము.

ఫ్రెంచిమంత్రివర్గములో మార్పు

...

ఫ్రెంచికాలనీలలో తిరుగుబాటు

...

మొరాకో ప్రతిఘటన

...

జర్మనీ ఫ్రాన్సులకు ఒడంబడిక

...

ఇండియాకు యుద్ధభయము

మదరాసుగవర్నరుగారి ప్రచారము

"బ్రిటిషుసామ్రాజ్యము ... యుద్ధములో బ్రిటనుజయముకలుగగలదు. ..."

...

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనుల యుద్ధము

...

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్

1946 సంవత్సరపు 3 o/o డిఫెన్సు బాండ్లు కొనువారికై
సెంట్రల్ బ్యాంకువారి ప్రత్యేకస్కీం

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ... 1940 సంవత్సరపు 3o/o డిఫెన్సు బాండ్లు ప్రకటింపబడిన రేట్లుప్రకారము యిత్తురు

(2) బాండ్లకొరకు దరఖాస్తుచేయువారు ... మొత్తములో ప్రతి ... 5 ... ముందుగా చెల్లింపవలయును రు 100 లకు తక్కువకానిదరఖాస్తులు తీసికొనబడును.

(3) తరువాత బాండ్లమొత్తము ... చెల్లింపవలయును. మొదటి మూడు నెలవరకు ప్రతిశతి 5 గాని అంతకెక్కువ గాని చెల్లింపవలయును, మిగతమొత్తము దరఖాస్తుచేసిన తేదినుండి రెండుసంవత్సరములలోగా కొన్ని వాయిదాలలో పూర్తిగా చెల్లింపవలయును.

(4) బాండు విలువనుపూర్తిచేయుటకై చెల్లింపబడిన కస్తు మొత్తములపై బ్యాంకువారు నూటికి 2 1/2 వంతున వడ్డీయిచ్చెదరు.

(5) పూర్తిమొత్తముచెల్లించిన తరువాత బాండ్లు యివ్వబడును

(6) బాండుమొత్తముపూర్తిగా చెల్లించినతరువాత ప్రతిశతి 2 1/2 వడ్డీఆగిపోయి, బాండు యివ్వబడినతేదినుండి సరియైనవడ్డీ చెల్లింపబడును.

(7) బాండుయొక్క పూర్తిమొత్తమును చెల్లించుటకుముందే ... బ్యాంకువారు దానిని మార్కెటురేటుప్రకారము ... దానిపైయింకా చెల్లింపవలసినపైకమును పట్టుకొని మిగతపైకము నిత్తురు.

హైదరాబాదు-దక్కన్
28-8-40

కె. జె. వికాజీ,
మేనేజరు.

సంవత్సరము చందా
ఉ. హాలీ రూపాయిలు
ఆరునెలలకు
3 రూపాయిలు
బ్రిటిషింఢియాలో
సం॥చందా
౫-౮ షిల్లింగులు.
పాతపత్రికల
వెల ప్రత్యేకము.

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume **15** **Hyderabad-Dn.** **Thursday 7 November 1940** *Number* **51**

పండిత జవహర్లాలుగారికి ౪ ఏండ్ల కఠినశిక్ష

యుద్ధప్రతికూలోపన్యాసముల ఫలితము

కోర్టువారికి జవహర్లాలుగారి వాఙ్మూలము

నవంబరు ౩వ తేదినాడు ఉదయము గోరఖ్పూరు జిల్లా జెయిలులో ప్రత్యేకంగా వేయించబడిన పందిటిలో గోరఖ్పూరు జిల్లా మేజిస్ట్రేటుగారి సమక్షములో పండిత నెహ్రూగారి విచారణ ప్రారంభమై మూడుగంటలసేపు జరిగెను. భారత రక్షణనియమాలలో ౩౮వ దఫా క్రింద నేరదగిన మూడు ఆక్షేపణీయములైన ఉపన్యాసములను నెహ్రూగారు చేసిరని నేరము ఆరోపింపబడెను. ఆ ఉపన్యాసములు అక్టోబరు ౬వ ౭వ తేదులలో లాల్దిగ్గి, ది మోరియా, మహారాజ్ గంజులలో చేయబడినవట. ఆ ఉపన్యాసములను ప్రతిసభలోను దాదాపు ౧౦వేలమంది వినిరట. ఈ ఉపన్యాసాల వల్ల భారతదేశములో సార్వభౌముని ప్రతినిధుల పై వాటిని విన్న జనులకు ద్వేషము కలుగవచ్చును. మరియు యుద్ధమును సాగించుటకు ఆ ఉపన్యాసాలు ఆటంకము కలిగించునట్టివిగా నున్నవట. ఆ ఉపన్యాసాలను షార్టుహ్యాండు గుమాస్తాలలో వేగముగా వ్రాసికొనిన పోలీసు ఇన్స్పెక్టరు సాక్ష్యమిచ్చెను. ప్రభుత్వపక్షమున ప్రభుత్వప్లీడరు ఖాన్ బహదర్ యం.డీ జాకిగారు వాదించుచు నెహ్రూగారు విద్యలేనిజనుల యెదుట అనిర్బంధంగా ఉపన్యసించుటచేత, వారలు యుద్ధమునకు చేయదలచిన సహాయమును చేయకుండాపోగలరని చెప్పిరి. షార్టుహ్యాండు గుమాస్తాలలో వ్రాసికొన్న ఈ ఉపన్యాసాలనుబట్టి ప్రభుత్వ న్యాయవాదిగారు వాదించిరి. కాని గోరఖ్పూరులో ఇచ్చిన ఉపన్యాసములను గురించి అక్టోబరు ౯వ తేది "నేషనల్ హెరాల్డు" పత్రికలో వచ్చిన చిన్న వార్తను అలహాబాదు, ప్రతాపఘర్, రాయిబారేలిజిల్లాలలో నెహ్రూగారిచ్చియుండిన ఉపన్యాసాలను తాను విద్యావిహీనులగు జనులు శాసనముల నుల్లంఘించునట్లు చేయుటకై తెల్పుటయే ఉపన్యాసకుని ఉద్దేశ్యమని నిరూపించుటకు సాక్ష్యముగా గ్రహించగలనని చెప్పిరి, ముగ్గురు సాక్షుల నిం[?]మంది సాక్షులను విచారించగలననిరి.

విచారణలో నెహ్రూగారొక వ్రాతవాఙ్మూలమును మేజిస్ట్రేటు అగు ఖ.వి. డిమారుగారికిచ్చిరి. అందులో తాను దోషినని గాని, నిర్దోషినని గాని వాదించుకొననని యు, పోలీసు సాక్షులను ప్రశ్నించననియు, నెహ్రూగారు తెల్పుకొనిరి.

మూడుగంటల కాలము విచారణ జరిగిన తరువాత మరునాటికి వాయిదా వేయబడెను.

గోరఖ్పూరుజిల్లా జెయిలులో అజిల్లా మేజిస్ట్రేటుగారి సమక్షములో పండిత జవహర్లాలు నెహ్రూగారిపై అభియోగముమరల నవంబరు ౪వ తేది ఉదయము ౧౧౧౪ గంటలకు ఎత్తుకొనబడెను. అప్పుడు సాక్షులు విచారించబడిరి. వారలు ప్రభుత్వమువారికి యుద్ధములో తోడ్పడవద్దనియు, సేనలలో చేరవలదనియు, 'సాహుకారి రాజ్యము' నుఅంతమొందింపవలెననియు జవహర్లాలుగారు జనులకుపన్యసించినట్లు చెప్పిరి. పండిత నెహ్రూగారు సాక్షులకు అడ్డుసవాల్లు వేయ నిరాకరించిరి.

ప్రభుత్వన్యాయవాది వాదము

అంత ప్రభుత్వన్యాయవాది ప్రభుత్వపక్షమున వాదించుచు భారతదేశములో కొందరు జనులు ప్రభుత్వమువారికి తోడ్పడరాదని వాదించుచున్నారనియు, కాని మరికొందరు భారతదేశ క్షేమము బ్రిటను క్షేమముపై ఆంధారపడియున్నదని తలచుచున్నారనియు, ఈ రెండవపక్షమువారు ప్రభుత్వము యుద్ధము సాగించుటలో తోడ్పడదలంపు చేయుటకును వారిని నిరోధించుటయే భారతదేశరక్షణ నియమాల ఉద్దేశ్యమనియు చెప్పిరి. భారతదేశము బలాత్కారముగ యుద్ధములోకి దింపబడినదని జనులకు చెప్పుట భారతదేశము యుద్ధమునకు ప్రతికూలమని చెప్పుటయే అగుననియు, ఇది భారతదేశరక్షణనియమాలలో చిక్కునట్టిదేయనియు చెప్పిరి. పండిత నెహ్రూగారు శాసనసమ్మతమైనఅధికారములేకుండ అట్టిమాటలు లేకుండ చెప్పిరి. వారెక్కువగా గ్రామజనులకు అఖిలభారత కాంగ్రెసు పరిషత్తుతీర్మానములను వివరించిరి. జనులు గుంపులుగుంపులుగ సత్యాగ్రహము చేసి ప్రభుత్వమువారికి చిక్కులుగల్గింపవలెననియే వారితలంపు. ఇందువలన యుద్ధము సాగించుటకు ఆటంకములు కలుగవు. జవాహర్లాలు నెహ్రూగారు తనయభిప్రాయముల ప్రకారము ప్రజలాచరించుకొనవలెనని బోధించిరి. ఇదియే వారు చేసినతప్పు — ఆతప్పు చేసినట్లు రుజువైనది — అని ప్రభుత్వన్యాయవాది చెప్పెను.

జవహర్లాలుగారి ప్రకటన

మేజిస్ట్రేటు జవహర్లాలుగారేమైన చెప్పదలచిరేమోయని అడిగిరి. అందుకు నెహ్రూగారు ప్రభుత్వన్యాయవాది మొదటనే రుజువైనదానిని రుజువుచేయుటకై అనవసరశ్రమబూనిరనిరి. వారు రుజువుచేయదలచినది తనప్రకటనలోనే యున్నదనిరి. భారతదేశరక్షణ నియమాలకంటె గొప్పఅవమానము భారతదేశమునకు ఉండబోదనియు, అవి ఘోరముగనున్నవనియు, అట్టి ప్రభుత్వమును భగ్నముచేయుటయే తన కోరికయనియు చెప్పిరి.

శిక్ష

పండిత నెహ్రూగారికి శిక్ష నవంబరు ౫వ తేదిన గోరఖ్పూరు జిల్లామేజిస్ట్రేటుచే విధించబడినది. వారిచ్చిన మూడు ఉపన్యాసాలదోషాలకై ఒక్కొక్కదానికి ౧ సంవత్సరము ౪ నెలల కారాగారవాసశిక్ష వంతున ముత్తమ్మునాలుగేండ్ల కఠిన కారాగారవాసశిక్ష విధించబడినది.

గ్రీసుదీవులవద్ద బ్రిటను చేరినవి

మొదటిపేజీ తరువాయి

ము ఇటాలీయుల మరతుపాకీలయంత్రాలు కొన్ని గ్రీకులకుచిక్కుటయు, మరికొన్ని నాశనము చేయబడుటయు జరిగినది. తక్కిన ౧౧యంత్రాలు పారిపోయినవట. ఇటాలీయసేనలు కొలామాసునదికి ఉత్తరమునకు నెట్టివేయబడినవి. ఈప్రాంతమునకు దక్షిణ రంగమందు ఇటాలీయ సేనలు కొలామాసునదికి ఉత్తరమునకు నెట్టివేయబడినవి. ఈప్రాంతమునకు దక్షిణముసరంగమందు ఇటాలీయసేనల దెబ్బలనన్నిటిని ప్రతిఘటించి గ్రీకుసేనల డివిజనుఒకటి ముందుకు పోగలిగినది. ఇటాలీయులఆస్కారిసైనికులు ౨౦౦మంది గ్రీకులకు ఖైదీలుగ చిక్కినారట. ఇక అల్బేనియా జాతీయులతో ఏర్పడిన ఇర్రెగ్యులర్ సేనలు ఇటలీ సేనలకు తోడుగా నుండిన మోటారు సేనలదళమును నాశనముచేసినవట. జానినా వైపు వచ్చుచుండిన ౨౦౦౦వేల ఇటాలీయసేనలు ముందుకు రాజాలకుండ గ్రీకుగొరిల్లాయోధుల దళమొకటి మార్గములనుధ్వంసము చేసినది. అన్నిటికి మించిన విశేషమేమనగా, గ్రీకుసేనలు టిక్లిష్టానుపట్టుకొని. కోరిట్జా పై ఫిరంగులను ప్రయోగించినవి.

నౌకాయుద్ధములో ఒకఅంశము. కొర్ఫూదీవికి ఉత్తరమున ఒకనౌకాయుద్ధము జరిగినట్లును, అందులో పెద్ద ఇటాలీయనౌకయొకటి మంటలు మండుచునే ఉత్తరదిశకు పారిపోయినట్లును గ్రీకు రేడియోలో ప్రకటించినారు.

మరిరెండు ఇటాలీయ నౌకల దుర్గతి

బ్రిటిషుసేనలు రెండు ఇటాలీయ జలాంతర్గాములను ముంచివేసినట్లు నవంబరు ౪వ తేదినాటి బ్రిటిషుఅధికార ప్రకటనలో నున్నది.

బ్రిటిషునౌకలు మునిగిపోవుట

బ్రిటిషువారివి రెండు వాణిజ్యపు క్రూయిజరు నౌకలు శత్రువుల చేటాయ్పడోల ప్రయోగమున అట్లాంటిక సముద్రములో ముంచివేయబడినట్లు ౪వ తేదినాటి ప్రకటనలోనున్నది.

నవంబరు ౫వ తేదినాటి విజయవార్తలు

నవంబరు ౫వ తేదినాటికి గ్రీకుసేనలు అల్బేనియాలో మరొకదుర్గమును పట్టుకొనగలిగినవి. ఈ ప్రయత్నమందు ౨ బటాలియనుల ఇటాలీయసైనికుల సేకులును, చాలయుద్ధసామాగ్రియు గ్రీకులకు చిక్కినవట. ఓహ్రిడ్ సరస్సు పైనున్న జార్జిల్ గ్రామము గ్రీకుసేనలకుచిక్కినది, ఇందువల్ల ఇటాలీయసేనలు వేగముగా ముందుకుపోగలుగుట దుస్తరమగును.

ఈవార్తనంతయు ఢిల్లీచీఫ్ సెన్సర్ అధికారి సరిచూచి ఆమోదించినతర్వాత "అసోసియేటెడ్" ప్రెస్సువారు పత్రికలకుపంపినారు

డాన్యూబునదీసమస్యల ఆలోచన సంఘము

రష్యాప్రభుత్వమును బ్రిటను ఆక్షేపించుట

ఇదివరలో డాన్యూబు సమస్యల ఆలోచన సంఘములో తమనుకూడ చేర్చుకొనుట అవసరమని రష్యావారు కోరుటచే జర్మనీవారు రష్యాను చేర్చుకొనిరని విరియుంటిమి. పూర్వము బ్రిటను సభ్యరాలుగానుండిన డాన్యూబుసంఘము రద్దు చేయబడినట్లు సూచించుచున్నాము. ౧ ప్యాసం ఘములో చేరుట రష్యాతాటస్థ్యమును చియున్నదను వాదానికి విరుద్ధము అని ఇపుడు బ్రిటిషువారు ఆక్షేపించినారు. ఆక్షేపణలేఖను రష్యాలో బ్రిటిషు రాయబారియైన సర్ స్టాఫోర్డుక్రిప్స్ గారు అక్టోబరు ౨౯వ తేదిన రష్యావిదేశాంగమంత్రి మొలటోవుగారికి అందజేసినారు. అందుకు రష్యాప్రభుత్వమువారు ఆక్షేపణనుఒప్పుకొనజాలమని సమాధానమిచ్చినారు. ఇది నవంబరు ౧వ తేదిప్రకటించబడినది డాన్యూబు నదిలోను, దానికిసమీపములోనున్న రాజ్యాలవారు మాత్రమే డాన్యూబుసంఘములో సభ్యులుగనుండదగినవారు. అట్టిరాజ్యాలలో రష్యాఒకటి. ఈ న్యాయమును వర్సెలీసు సంధిపత్రాలలోను, తదితరములైన ఒడంబడికలలోను పాటించకుండుట అధర్మము, అక్రమముకాబట్టి దానినిసవరించుటకే క్రొత్తడాన్యూబు సంఘమేర్పాటుచేయబడినదని రష్యాప్రభుత్వమువారు తమసమాధానములో చెప్పినారు. డాన్యూబునదితో సంబంధముగల రాజ్యాలలో బ్రిటనుచేరజాలదుగనుక బ్రిటనును సభ్యరాలినగ చేర్చుకొనలేదని సమాధానములో చెప్పబడినది.

రష్యాజర్మనీల భిన్నాభిప్రాయములు

డాన్యూబునది ఉత్తరభాగమున బ్రాటిస్లావా వరకు జర్మనులు ఏర్పరచిన పాలనవ్యవస్థచే అనదిపై అధికారమంతయు జర్మనీదేఅగును. ఇది అన్యాయము బ్రెయిలానుండి సులీనావరకు అనదిపై ఓడలుపోవుభాగము పూర్తిగా రష్యాయేలిని యాలమక్కుగానే యుండవలెను — అని రష్యావారు వాదించుచుండుటచే డాన్యూబుసంఘము యొక్క సమావేశములు నవంబరు ౧,౨,౩ వ తేదులలో జరుగజాలకపోయినవి. ఈ భేదాభిప్రాయములను సర్దుకొనుటకై జర్మనుప్రతినిధులు రష్యాప్రతినిధులతో కలిసి మాట్లాడుచున్నారు.

అమెరికాకు హిట్లరు గారి ప్రచారదూత

ఐరోపా ఖండమునుండి కమ్యూనిజమును, బ్రిటిష్ లిబరలిజమును తొలగించి ఐరోపా ఖండములో నాగరికతను ప్రతిష్ఠించుట హిట్లరు ఉద్దేశ్యమనియు, హిట్లరు బ్రిటనును ఓడించిన తర్వాత తన సైన్యములను రష్యాప్రధాననగరముపైకి నడిపించి ఆదేశమును వాజముగావించిన బోల్షివిజమును తొలగించగలడనియు అమెరికాలో ప్రచారము గావించుటకుగాను హిట్లరు, ఛార్లెసు ఆలెగ్జాండరు అనువారిని పంపినట్లు ఒక ఇంగ్లీషు వారపత్రికలో వార్త ప్రకటితమైనది.

కొద్దిరోజులలో యుద్ధము మానివేయుటకు షరతులను ప్రకటించువిషయమై హిట్లరు ఆలోచనలుచేయుచున్నట్లు అమెరికనులు కొందరు చెప్పుకొనుచున్నారు. కాని జర్మనీవారు అట్టి సంధిప్రయత్నాలు జరుగవలసిన అవసరమే తమకులేదని ఖండనచేసినారు.

గోద్రెజ్ క్యాలెండర్లు

గోద్రెజ్ సోప్సు లిమిటెడ్ వారి క్రొత్త క్యాలెండర్లు మహామచ్చటగా నున్నవి. క్యాలెండరులోని చిత్రము చక్కనిరంగులతో చిత్రకళానైపుణ్యమును ప్రదర్శిస్తున్నవి. యివి రెండు రకములుగా ఒకటి "రాధాకృష్ణ" మరియొకటి "[illegible]" సంబంధించినవి రెండుసంఘముల వారికి అనుకూలముగా యున్నవి. విశేషమేమంటే అందరివలె సంవత్సరాదినుండి తేదీలు వేయకుండా దీపావళి నుండియే ప్రారంభించినారు. స్పష్టముగా చెప్పవలెనంటే గోద్రెజ్ వారి సబ్బులవలెనే వారి క్యాలెండర్లుగూడా మనోహరముగా యున్నవి.

పంజాబు కాంగ్రెసువాదికి శిక్ష

పంజాబు కాంగ్రెసు కార్యసంఘసభ్యుడును అఖిలభారత కాంగ్రెసుపరిషత్తుసభ్యుడును అగు సర్దార్ గోపాలసింగుక్వామిగారు లాహోరులో ఆక్షేపణీయమై ఉపన్యాసమునొకదానినిచేసిరను నేరముపై భారతదేశరక్షణనియమాలక్రింద నాలుగునెలలకఠినకారాగారవాసశిక్ష విధించబడినారు.

మధ్యరాష్ట్రములో ఇవేనియమాలక్రింద శిక్షలువేసినారని మహాకోసల రాష్ట్రీయకాంగ్రెసు సంఘాధ్యక్షుడగు ఘాసూరుచేదిలాలుగారిని, వారి సోదరుడగు రాంగోపాల్ తివారిగారిని మరల పూనాలో అరెస్టుచేసినారు.

ఫ్రెంచి నౌకల నియమని పట్టుదల

ఫ్రెంచి యుద్ధనౌకలను జర్మనీకి యివ్వరాదని పెటెయిన్ గారును, వేగాండుగారును పట్టుదలతోనున్నట్లును లవల్ గారు వాటిని యిచ్చియైనను జర్మనీని సంతృప్తిపరచుటకై యొగ్గుచున్నట్లును ఒకవార్తవచ్చినది. ఈ కారణముచే జర్మనీ ఫ్రాన్సులకు స్థిరమైన సంధి కుదరక తాత్కాలికమైన సంధిమాత్రమే కుదురవచ్చునను చున్నారు.

ఫ్రాన్సునుండి జర్మనీ ఇటలీలు కోరువాటికి అభ్యంతరము కలుగనివిధమున జర్మనీ ఇటలీలు ఫ్రాన్సుతో తమసంబంధములయందు వ్యవహరించవలెనని — జర్మనీ ఇటలీలుఒప్పుకొనినట్లు ఒకవార్తవచ్చినది.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn. Editor S. Prathapa Reddy B. A. B.L.